సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 23, ఏప్రిల్ 2025 8 పేజీలు


# శ్రీ చైతన్య ఖమ్మం ఇంటర్ ఫలితాల ప్రభంజనం

శ్రీ చైతన్య ఆల్ టైం రికార్డ్




8లో



- విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలు
- రాష్ట్రంలో జనరల్ విభాగంలో గూడెం 9వ స్థానం
- వృత్తి విద్యా విభాగంలో 10వ స్థానం
- రీవెరిఫికేషన్ కొరకు ఏప్రిల్ 23 నుండి ఏప్రిల్ 30 వరకు అవకాశం
- అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ థియరీ పరీక్షలు మే 22 నుండి రెండు సెషన్లలో

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బాలికలదే హవా

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి, హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను మార్చి 05 నుండి 22 వరకు 36 కేంద్రాలలో నిర్వహించారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 03 నుండి ఫిబ్రవరి 22 వరకు నిర్వహించబడ్డాయి. మొదటి సంవత్సరం మొత్తం రాష్ట్ర ఫలితం: 65.96%. రెండవ సంవత్సరం మొత్తం రాష్ట్ర ఫలితం: 65.65%జనరల్, వృత్తి విద్యా కోర్సులకు మొదటి, రెండవ సంవత్సరం ఐపీఈ మార్చి 2025 కు హాజరైన విద్యార్థుల ఫలితాల ఇలా ఉన్నాయి. జనరల్ రెండవ సంవత్సరం హాజరైన బాలురు 2996 కాగా వారిలో 1855 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. వృత్తి విద్యా రెండవ సంవత్సరంలో హాజరైన బాలురు 763 కాగా వారిలో 495 ఉత్తీర్ణులైయ్యారు. 2వ పేజీలో...

## పెద్దమ్మగుడి ఛైర్మెన్‌గా బాలినేని ఏకగ్రీవం



4వ పేజీలో...

## ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రభంజనం



8లో

## ఇంటర్ ఫలితాలో కృష్ణవేణి ప్రభంజనం



8లో

## ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ




లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఇంటర్ ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి మార్కులు సాధిం చారు. మంగళవారం ప్రకటించి న జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు ఆర్ భువన కృతి 468, బి పవిత్ర 468, ఎన్ చందన 467, బి అనన్య 465, కే పూజస్వి 465, ఎండీ ఆలియా నజ్రిన్ - 465, కే . ఆర్య- 465, ఎం . పరీష్ చౌదరి- 465, పి అఖిల్- 465, ఎం లక్ష్మీ సాయి వర్దన్ - 465 మార్కులు సాధించారు.

12లో

## తెలంగాణ ఇంటర్ ఫలితాలలో శ్రీ నలంద కొత్తగూడెం విద్యార్థుల విజయ కేతనం




లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- తెలంగాణ ఇంటర్ ఫలితాలలో శ్రీ నలంద కొత్తగూడెం విద్యార్థుల విజయ కేతనం ఎగరవేసింది. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో స్టేట్ టాప్ మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాప్ గా శ్రీ సలంద జూనియర్ కాలేజీ విద్యార్థులు నిలిచారు.

12లో

# ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బాలికలదే హవా

మొదటి పేజీ తరువాయి

జనరల్ రెండవ సంవత్సరం హాజరైన మహిళా విద్యార్థులు 4083 వీరిలో 3190 మంది ఉత్తీర్ణులైయ్యారు. వృత్తి విద్యా రెండవ సంవత్సరంలో హాజరైన మహిళా విద్యార్థులు 1024 ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారి సంఖ్య 882 మంది జనరల్ రెండవ సంవత్సరం హాజరైన బాలుర ఉత్తీర్ణత శాతం 61.92 గా, మహిళా విద్యార్థులు ఉత్తీర్ణత శాతం 78.13 నమోదు అయ్యింది. వృత్తి విద్యా రెండవ సంవత్సరంలో బాలురఉత్తీర్ణత శాతం 64.88 కాగా మహిళా విద్యార్థులు ఉత్తీర్ణత శాతం 86.13 నమోదు అయ్యింది. జనరల్ రెండవ సంవత్సరం హాజరైన బాల, బాలికల హాజరు 7079 కాగా 5045 విద్యార్థులు హాజరైయ్యారు. 71.27 శాతంగా నమోదు అయ్యింది. వృత్తి విద్యా రెండవ సంవత్సరంలో బాల, బాలికలు 1787 మంది హాజరు కాగా వారిలో 1377 మంది ఉత్తీర్ణత సాధించారు 77.06 ఉత్తీర్ణత శాతం నమోదయింది. రెండవ సంవత్సరం 3759 బాలురు, 4077 బాలికలు హాజరు కాగా 2350 మంది బాలురు, 5107 బాలికలు మొత్తం ద్వితీయ సంవత్సరం 8866 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 6422 ఉత్తీర్ణత సాధించి 72.43 ఉత్తీర్ణత శాతం నమోదు అయ్యింది. అదేవిధంగా మొదటి సంవత్సరం జనరల్ విభాగం లో 3028 మంది బాలురు హాజరు కాగా 1570 మంది ఉత్తీర్ణత సాధించారు. వృత్తి విద్యా మొదటి సంవత్సరంలో హాజరైన బాలురు 860 కాగా వారిలో 402 మంది ఉత్తీర్ణులైయ్యారు. జనరల్ మొదటి సంవత్సరం హాజరైన మహిళా విద్యార్థులు 4187 వీరిలో 2944 మంది ఉత్తీర్ణులైయ్యారు. వృత్తి విద్యా మొదటి సంవత్సరంలో హాజరైన మహిళా విద్యార్థులు 1179 ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారి సంఖ్య 863 మంది.జనరల్ మొదటి సంవత్సరం హాజరైన బాలుర ఉత్తీర్ణత శాతం 51.85 గా, మహిళా విద్యార్థులు ఉత్తీర్ణత శాతం 70.31 వృత్తి విద్యా మొదటి సంవత్సరంలో బాలురఉత్తీర్ణత శాతం 46.74 కాగా మహిళా విద్యార్థులు ఉత్తీర్ణత శాతం 73.02, జనరల్ మొదటి సంవత్సరం బాల, బాలికల హాజరు 7215 కాగా 4514 విద్యార్థులు హాజరైయ్యారు 62.56 శాతంగా నమోదు అయ్యింది. వృత్తి విద్యా మొదటి సంవత్సరంలో బాల, బాలికలు 2029 మంది హాజరు కాగా వారిలో 1265 మంది ఉత్తీర్ణత సాధించి 62.04 ఉత్తీర్ణత శాతం నమోదయింది. మొదటి సంవత్సరం మొత్తం 3888బాలురు, బాలికలు హాజరు 5366 మొత్తం ద్వితీయ సంవత్సరం 9254 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 5779 మంది ఉత్తీర్ణత సాధించి 62.44 ఉత్తీర్ణత శాతం నమోదు అయినది. రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జనరల్ విభాగంలో 9వ స్థానం, వృత్తి విద్యా విభాగంలో 10వ స్థానం పొందింది. జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థుల కొరకు, జవాబు పత్రాల రీకౌంటింగ్, స్కాన్ చేసిన కాపీ-కమ్-రీవెరిఫికేషన్ కొరకు ఏప్రిల్ 23 నుండి ఏప్రిల్ 30 వరకు అవకాశం ఉందని, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ థియరీ పరీక్షలు మే 22 నుండి రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 03 నుండి జూన్ 06 వరకు జరుగుతాయని విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజును ఏప్రిల్ 23 నుండి ఏప్రిల్ 30 వరకు వారి సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి తెలిపారు.

## "మహాలక్ష్మి"తో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి

**సంక్షేమ బోర్డు చట్టంకు రవాణారంగ కార్మికులు ఉద్యమించాలి**

**సమిష్టి పోరాటాలతో హక్కులను సాధించుకోవాలి**

**ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా**

**చాతకొండ నూతన అడ్డా ప్రారంభం - జెండాఆవిష్కరణ**





**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 'మహాలక్ష్మి'పథకంతో నష్టపోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట నివారణగా ప్రతి కార్మికుడికి నెలకు రూ.12వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డులో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అడ్డా ఏర్పాటు చేశారు. అడ్డా ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాటాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజల సంక్షేమానికి అవసరమయ్యే చట్టాలు కాకుండా ఇబ్బందులకు గురిచేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డుకు ఉద్యమాల ఉధృతిని పెంచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రప్రాధాన్యత ఇవ్వాలని, భీమా సౌకర్యం, పెన్షన్ పథకాలు అమలుచేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని యూనియన్ నాయకత్వానికి సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఏఐటిసి జిల్లా కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, యూనియన్ జిల్లా కార్యదర్శి మద్రి కృష్ణ, ఉపాధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, నాయకులు గాబ్రియేల్, ఎస్డి పాషా, గోవర్ధన్, సాయి, నరేష్, బాబూరావు, శ్రీనివాస గౌడ్, విజ్జి, బాబు రావు, చాతకొండ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఇల్లందులో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఇల్లందు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి. వరుణ్ కుమార్ 1000 మార్కుల గాను 990 మార్కులు సాధించారని, బైపీసీ విభాగంలో బి. పావని 975 మార్కులు, ఏం పూజిత 968 మార్కులు, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో జే. అక్షయ 975 మార్కులు, ఎమ్ ఎల్ టి విభాగంలో టీ. ప్రవల్లిక 871 మార్కులు సాధించాలని చెప్పారు. అదేవిధంగా మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి బిందు, టీ తేజశ్రీ లు 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించారని, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో ఎన్ మధు శ్రీ 500 మార్కులకు గాను 456 మార్కులు సాధించారని, ఎం ఎల్ టి విభాగంలో వి. సౌమ్య 500 మార్కులకు గాను 454 మార్కులు సాధించారని, అదేవిధంగా సి ఈ సి విభాగంలో ఈ. హాసిని 500 మార్కులకు గాను 411 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల విజయానికి సహకరించిన పట్టణ పుర ప్రముఖులకు, వ్యాపారవేత్తలకు, మేధావులకు, విద్యావేత్తలకు , విద్యార్థుల తల్లిదండ్రులకు, పత్రిక విలేకరులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకలలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. ఈ క్రమంలోనే వివిధ ప్రతిభలలో రాణించిన విద్యార్థినీ విద్యార్థులకు ఆయన షీల్డ్ ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు గురువులు బోధించే విద్య పై ప్రత్యేక దృష్టి సారించి రాబోవు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశలోనే విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడా రంగాలలో ఆసక్తి కనబరిచి రాణించాలని ఆయన అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు దృష్టిపెడితే ఎటువంటి రంగంలోనైనా రాణించవచ్చనని అన్ని రంగాలలో విజయం సాధించి ఉన్న ఊరుకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ దిశలోనే పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి ఉషారాణి, ఉపాధ్యాయులు అత్తిలి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, యువజన నాయకుడు చామర్తి గోపిశాస్త్రి, మండల నాయకులు పగడాల రాంబాబు, ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పసుమర్తి చిన్నబాబు, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సోంఘ ఏసు మణి, విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు రావెల్లి అజయ్ కుమార్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పోతినేని వెంకటరావును పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్ )-** ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక రాజకీయ నాయకులు, పోతినేని వెంకట్రావును జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పూర్తిగా ఆరోగ్యం కుదుటపడే వరకు ఇంటి వద్ద నుండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో సీనియర్ రాజకీయ నాయకులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతారావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కట్రం స్వామి దొర, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా,తదితరులు ఉన్నారు.

## చదువుల తల్లి సరస్వతి పుత్రిక దీక్షితకు ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన సురకంటి వెంకటరమణ రెడ్డి సుధా దంపతుల కుమార్తె సురకంటి దీక్షిత హైదరాబాదులో నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మొత్తం 991 మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా విశేషంగా గుర్తింపు పొందింది. విద్యారంగంలో అత్యుత్తమ ప్రతిభను చాటుతూ, ఆమె సాధనకు ప్రతిఫలంగా రాష్ట్రస్థాయిలో రికార్డు స్థాయిలో మార్కులు సాధించడం గర్వకారణంగా నిలిచింది. సురకంటి దీక్షిత ఈ అద్భుత విజయాన్ని సాధించడంలో ఆమె నిరంతర శ్రమ, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శనం ప్రధాన పాత్ర వహించాయి. విద్యార్థిని సాధించిన ఈ విజయంతో ఆమె తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, కళాశాల యాజమాన్యం,ఉపాధ్యాయవర్గం ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి శిఖరాలకు చేరుకోవాలని పలువురు ప్రశంసించారు.

# నేచర్ లేనిదే– ఫ్యూచర్ లేదు


## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్) –** మానవ మనుగడకు నేచర్ ముఖ్యమని అలాంటి దానిని పరిరక్షించుకోకపోతే ఫ్యూచర్ ఉండదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డిగూడెం, గుంపెన పంచాయతీ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ గుంపెన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ధరిత్రి దినోత్సవ సందర్భంగా విద్యార్థులు చేసే ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనభూమి మన బాధ్యత అని, భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ సంచులను వాడకుండా గుడ్డ సంచులను మాత్రమే వాడాలన్నారు. మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ జనప నారతో తయారుచేసిన సంచులను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులు, గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణ, పోట్రు వెంకటేశ్వరరావు, కట్ట శివ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పేలవంగా ఫలితాలు!

- ఇంటర్ ఫలితాల్లో వెనుకబడ్డ చర్ల ప్రభుత్వ కాలేజీ
- జనరల్ గ్రూపుల్లో భారీగా తగ్గిన ఉత్తీర్ణతా శాతం
- ఆధిపత్య పోరులో సమిధలైన విద్యార్థులు
- పరీక్ష ఇక్కడ.... చదివింది ఎక్కడో




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు మంగళవారం ప్రకటించిన 2025 వార్షిక ఫలితాల్లో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల తక్కువ శాతం ఉత్తీర్ణత సాధించి ఫలితాల్లో వెనుకబడింది. జనరల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత మొదటి సంవత్సరం 21 శాతం, ద్వితీయ సంవత్సరం 20 శాతం రావడంతో ఒకేషనల్ గ్రూపులతో కలిపి అన్ని గ్రూపులకు ఓవరాల్ గా వచ్చిన ఫలితాలనే కళాశాల తరపున ప్రకటించింది. ఓవరాల్ గా మొదటి సంవత్సరం 45 శాతం, ద్వితీయ సంవత్సరం 50 శాతం ఉత్తీర్ణతా శాతం నమోదు చేసి మంచి ఫలితాలు సాధించారని ప్రకటించారు. అయితే ఉత్తమ ఫలితాలు సాధించిన కొందరు విద్యార్థులు చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి ఇక్కడ హాజరు “మెయింటైన్” చేసుకుని పట్టణాలలోని ప్రైవేటు కళాశాలల్లో చదివారని అక్కడి తర్ఫీదుతోనే ఉత్తమ ఫలితాలు సాధించారని అందులో ఈ కళాశాల ఘనతేమీ లేదని స్థానికులు అంటున్నట్టు వినికిడి.ప్రథమ సంవత్సరం బైపిసి లో 16 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా కేవలం ఒక్కరు మాత్రమే ఉత్తీర్ణులయ్యారంటేనే విద్యార్థుల మీద ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని స్థానికులు అంటున్నారు... అయితే ప్రస్తుతం అధ్యాపకుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు సరైన పాఠాలు బోధించ కుండా టైంపాస్ చేశారని అందుకు ప్రధాన సాక్ష్యం ఈ ఫలితాలు అనే [illegible] వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే ఈ సంవత్సరం కళాశాల వేదికగా అంతర్గతంగా అధ్యాపకుల మధ్య ఆధిపత్య పోరు నడిచిందనే చెప్పాలి.అందులో భాగంగానే గుర్తు తెలియని వ్యక్తులు ప్రిన్సిపాల్ కారు అద్దాలు ధ్వంసం చేశారనే ప్రచారం సాగింది! కట్ చేస్తే ఆ అధ్యాపకుల మధ్య వార్ ప్రభావం ప్రస్తుత విద్యార్థుల ఉత్తీర్ణత పై పడిందనే చెప్పాలి.!విద్యార్థుల మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహించి చదివించాల్సిన అధ్యాపకులు నువ్వా? నేనా? అన్నట్లు వ్యవహరించడంతోనే ఇలాంటి పరిస్థితులు దాపురించాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.... విద్యా సంవత్సరం చివర్లో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులను సముదాయించి మా ఇద్దరికి పరిస్థితులను కాస్త చక్కదిద్దడంతోనే ఈమాత్రమైనా ఫలితాలు వచ్చాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలోనైనా అధ్యాపకులు కలిసికట్టుగా ఉండి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.


# ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ జూనియర్ కళాశాల, గుండాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85%, ప్రథమ సంవత్సరంలో 62% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో వెలిశాల హర్ష శ్రీ 885, బైపిసి. లో సఫియా 917, దివ్యశ్రీ 910, హెచ్ఈసి లో మధు 951, ప్రథమ సంవత్సరం బై.పి.సి. లో దూలం తనూష 421, సుష్మ 390, సి. ఈ. సి.లో మధు మోహన్ 438 మార్కులు సాధించారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మునిగంటి కృష్ణయ్య, కళాశాల సిబ్బంది అభినందించారు.

# ఇల్లందు ఏరియాలో కారుణ్య నియామకాల ముఖాముఖీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు జి.యం కార్యాలయం లో మంగళవారం ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు.ఈ సందర్భముగా యస్ ఓ టూ జి.యం రామస్వామి మాట్లాడుతూ ఇల్లందు జి.యం. ఆఫీసులోని ఎన్విరాన్మెంట్, ఏరియా హాస్పిటల్ మరియు జే.కే.5 ఓ.సి. నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసుడలకు వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెకె. ఓసీ పి. ఓ. కృష్ణ మోహన్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ కశ్యప్, డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సుధకర్, సాయి స్వరూప్, క్లార్క్ ఉపేందర్, శ్రీనివాస్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి తలుపు తాళాన్ని పగలగొట్టి బంగారం చోరీ



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన బాణాల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో బంగారం చోరీ జరిగింది. ఆయన ఉద్యోగరీత్యా బయట ప్రాంతాలలో నివసిస్తున్నారు. తల్లి భద్రమ్మ ఇంటిలో లేని సమయంలో సోమవారం రాత్రి ఇంటి తలుపు తాళాన్ని పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించిన బీరువా తాళం పగలగొట్టి ఉండడంతో ఈ విషయాన్ని సమీపంలో ఉన్న వారికి సమాచారం తెలియజేశారు. వెంటనే 100 కిసమాచారం తెలియజేయడంతో అశ్వాపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇంటి యజమాని భద్రమ్మ బంగారం నగదును చూసుకోగా అలమరలో ఉన్నటువంటి సామాగ్రిని చిందరవందర చేసి, రూ 10వేలు, బీరువాలో ఉన్నటువంటి సుమారు 4 తులాల బంగారం దొంగిలించినట్లు వారు తెలిపారు. అనంతరం క్లూస్ టీం , అశ్వాపురం ఎస్ఐ తిరుపతిరావురంగంలోకి దిగి నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. బాధితురాలు భద్రమ్మ ఫిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ కూడా అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎర్త్ డే నిర్వహణ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఎర్త్ డే కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మొక్కల ప్రేమికులు దాట్ల వెంకటేశ్వరరావు ఇచ్చిన ఇండోర్ , ఔట్డోర్ ప్లాంట్లను ఆసుపత్రి ఆవరణలోని కుండీలలో నాటారు. అనంతరం ప్రపంచ ఎర్త్ డే ప్లే కార్డ్స్ తో సర్వాంగ సుందరంగా ఆస్పత్రి హాల్లో చిత్ర మాలికను ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రపంచ ఎర్త్ డే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు ఆసుపత్రి చేసిన నర్సింగ్ సూపర్డెంట్ ఫర్జానా, హెడ్ నర్స్ లు భారతి, భవానీలతో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ రామ్ నివాస్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన జూలూరుపాడు విద్యార్థి

## 995 మార్కులు సాధించిన సున్నం మహేష్

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహేష్ కు అభినందనల వెల్లువ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో జూలూరుపాడు మండల వాసి ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి సున్నం మహేష్ 995 మార్కులు సాధించి సత్తా చాటాడు.మహేష్ స్వగ్రామం పాపకొల్లు సున్నం పిచ్చా చారి,నాగమణి దంపతుల కుమారుడు.మహేష్ ఖమ్మం జిల్లా ఏన్కూరు లోని టీఎస్ ఆర్ జె సి లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివాడు. చదువులో చురుగ్గా ఉండే మహేష్ గురుకులం ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టి ఎస్ ఆర్ జె సి లో సీటు సంపాదించాడు.నాటి నుంచి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాడు. ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మహేష్ 995 మార్కులు సాధించి జూలూరుపాడు మండల ఖ్యాతిని దశ దిశలా వ్యాపింప చేశాడు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహేష్ వారి తల్లిదండ్రులు పిచ్చా చారి,నాగమణిలకు పలువురు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపి ప్రశంసించారు.మహేష్ చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫలితాల్లో టేకులపల్లి జీజేసిలో మంచి ఫలితాలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్లో 82.1 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి ఏడాది విద్యార్థుల్లో ఎంపీసీ 28 మ్దనికి 26 మంది, బిపీసిలో 24 మందికి 24 మంది, సిఈసిలో 15 మందికి 9 మంది, హెచ్ ఈసిలో 28 మందికి 19 మంది ఉతీర్ణత సాధించారు. మొత్తం 95 మందికి 78 పాస్ అవ్వగా, 82.1 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో ఏడాది విద్యార్థుల్లో ఎంపీసీ 41 మ్దనికి 39 మంది, బిపీసిలో 36 మందికి 35 మంది, సిఈసిలో 15 మందికి 15 మంది, హెచ్ ఈసిలో 15 మందికి 11మంది ఉతీర్ణత సాధించారు. మొత్తం 107 మందికి 100పాస్ అవ్వగా, 93.45 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ రెండో ఏడాదిలో ఎంపీసీలో బానోత్ గణేష్ 963/1000, ఎల్ భాను ప్రియ 908/1000, జి.మౌనిక 901/1000, బైపీసీలో ఏ.ఇందు 889/1000, సిఈసిలో వేణు 885/1000, హెచ్ ఈసిలో ఎన్ పూజిత 681/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి ఏడాదిలో ఎంపీసీలో బీ అఖిల్ నాయక్ 419/470, బి సింధు 401/470, బైపీసీలో ఏ సింధు 412/470, సిఈసిలో బి వినయ్ కుమార్ 360/500, హెచ్చేఈసి లో బి దీపిక 436/500, మార్కులు సాధించారు. మంచి ఫలితాలు రావడం పట్ల ప్రధానాచార్యులు, అధ్యాపక బృందం ఆనందం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాలలో ఇల్లందు సాహితీ ప్రభంజనం

### 3,3,4,4 రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయ ఢంకా



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో యామనగండ్ల సమన్విత 993/1000 మార్కులతో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు, శివాని గుప్తా 992/1000 మార్కులతో 4వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో షేక్ సోహేలా 988/1000 మార్కులు, అయన పులప్పాడి 985/1000 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సీఈసీ విభాగంలో ఎస్డి ఆసియా 952/1000 మార్కులను సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సాదియా తన్వీర్ 465/470 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయి 4వ స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో బత్తిని కావ్య శ్రీ 461/470, పాసి గంగోత్రి 460/470 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో మహమ్మద్ షాహేస్తా 429/440 మార్కులు సాధించి ఇల్లందు పట్టణ ప్రథమ స్థానంలో నిలిచింది. మాహిన్ జబీన్ 427/440 మరియు షేక్ సమ 425/440 అత్యుత్తమ మార్కులు సాధించారు. అదేవిధంగా సిఇసి విభాగంలో హర్షిత శర్మ 492/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ స్థానం మరియు జిల్లా ప్రథమ స్థానం, గుగులోతు విఘ్నేష్ 491/500 మార్కులతో రాష్ట్రస్థాయి 4వ స్థానం, జిల్లా ద్వితీయ స్థానంతో విజయఢంకా మ్రోగించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్ ఎం సి నాగిరెడ్డి మాట్లాడుతూ.. క్రమశిక్షణతో నేర్చుకునే ప్రతీ భవిష్యత్తులో సత్ఫలితాలను ఇస్తుందని సూచించారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు ,అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్య సత్వరమే పరిష్కారం..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్..

### నూతన భూ చట్టంపై అవగాహన సదస్సు ..








అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టంతో భూ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో రూపొందించిన అంశాలు గురించి క్షుణ్ణంగా ప్రజలకు వివరించారు. ఏమైనా భూ సమస్యలు తలెత్తితే తహశీల్దార్ కార్యాలయంలోనే పరిష్కారం అవుతాయని, ఇంకేమైనా క్రిటికల్ సమస్యలుంటే ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాల్లో పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టంపై ఏమైనా అనుమానాలు అపోహలు ఉంటే నివృత్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజాపురం రైతు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భూ నూతన చట్టంతో సాగులో ఉన్న రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చట్టం అమలు చేయాలని కోరారు. సాగులో ఉన్న ప్రతి రైతుకు ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి చట్టం రైతుల చుట్టం లాంటిదని, ఎంతోమంది మేధావులతో ప్రభుత్వం చర్చలు, సమీక్ష జరిపి ఏర్పాటు చేసిందని, త్వరలో ప్రతి గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలు ఏర్పాటు చేసి భూ సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. రైతులందరికీ భూభారత చట్టంపై అవగాహన కల్పించిన తర్వాతే అధికారులు భూమి వద్దకు వస్తారని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎలా ఉన్నదో ఈ చట్టం ద్వారా డిజిటల్ భూభారత కార్డు ఉంటుందని తెలిపారు.ఈ చట్టం ద్వారా నిజమైన సాగుదారుడికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డిఓ మధు, అశ్వరావుపేట ఏడిఏ రవికుమార్, తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష, పలు శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు, వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణ, కట్ల శివ, పోట్రు వెంకటేశ్వరావు, దుబ్బాకుల రాము, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడి చైర్మన్‌గా బాలినేని ఏకగ్రీవం





దేవస్థాన పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించారు. మంగళవారం ఉదయం నూతన పాలక మండలి సభ్యులుగా భూక్యా గిరిప్రసాద్, కోరం స్వర్ణలత, బాలినేని నాగేశ్వరరావు, పెండ్లి రామయ్య, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చీకటి కార్తీక్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాస రావు, అడుసుమిల్లి సాయిబాబాలు ధర్మకర్తలుగా, ఎక్ఆఫీషియో మెంబర్ గా మార్తి రవికుమారశర్మ (అర్చక) మొత్తం 13 మందితో ఈ. వెంకటేశ్వర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాచలం డివిజన్ పరిశీలకులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభ్యులందరు చైర్మన్ ఎన్నిక నిమిత్తం సమావేశమవగా సభ్యులలో ఒకరు చీకటి కార్తీక్ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు పేరును ప్రతిపాదించగా మిగిలిన సభ్యులందరూ ఏకగ్రీవముగా ఆమోదించారు. చైర్మన్ ఎన్నికలో ఎటువంటి అభ్యంతరము, వ్యతిరేకత లేనందున బాలినేని నాగేశ్వరరావుని చైర్మన్‌గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి, పాల్వంచ డిఎస్పిసతీష్ కుమార్, పాల్వంచ సర్కిల్ఇన్స్పెక్టర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల











### ఎంపిహెచ్.డబ్ల్యు కోర్సులో 100 శాతం ఉత్తీర్ణత

### సీఈసీ కోర్సులో 85 శాతం ఉత్తీర్ణత

### విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన స్పెషలాఫీసర్ కవిత

చండ్రుగొండ సూర్య (మేజర్‌న్యూస్)– ప్రభుత్వ కళాశాల కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థినీ లు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఏకంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థినిలు విజయకేతనం ఎగురవేశారు.మొదటి సంవత్సరం సిఈసిలో 12 మంది పరీక్షలు రాయగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిహెచ్ డబ్ల్యు లో 23 మంది పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ సిఈసిలో 15 మంది పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిహెచ్.డబ్ల్యు లో 27 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం దృతీయ సంవత్సరం ఎంపిహెచ్.డబ్ల్యు లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం సీఈసీ లో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినీ లు ఎన్ వెంకటలక్ష్మి ఎంపిహెచ్.డబ్ల్యు దృతీయ సంవత్సరం 1000/910 మార్కులు, ఏ శ్రావణి సిఇసి ద్వితీయ సంవత్సరం 1000/894 మార్కులు, వి రాజేశ్వరి సిఈసి మొదటి సంవత్సరం 500/431 మార్కులు, జి రాణి ఎంపిహెచ్.డబ్ల్యు మొదటి సంవత్సరం 500/469 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. మొదటి ద్వితీయ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల విద్యార్థినిలకు కళాశాల స్పెషల్ ఆఫీసర్ కవిత ప్రత్యేకంగా అభినందించారు.

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడిన సందర్భంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఐఈఓ హెచ్ వెంకటేశ్వరరావు కలెక్టర్ ని కలిసి ఫలితాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేసారు. ఫెయిల్ అయిన వారు నిరాశ పడకూడదని ఇలాంటి ఫెయిల్యూర్స్ ఏ జీవితంలో ఎన్నో గుణపాఠాలు నేర్పుతుందని దానివల్ల ఎన్నో శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేశారు. త్వరలో జరగబోవు అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్లో పాల్గొని ఉత్తీర్ణులు అవ్వాలని సూచించారు.

# ఇంటర్ ఫలితాల్లో అక్షర శ్రీ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం








ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ప్రథమ సంవత్సరం మైలారపు లహరి 415/500 ద్వితీయ స్థానం కొమరం అమూల్య, మోకాళ్ళ వైష్ణవి 409/500 ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమ వాంకుడోత్ విజయ్ కుమారి,887/1000 ద్వితీయ బయ్య వినోద 832/1000 మార్కులతో మండల స్థాయి అత్యధిక ఉత్తీర్ణత శాతంగా ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థిని,విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్అండ్ డైరెక్టర్ కీసరి రమేష్ అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఖమ్మం రీజియన్‌లో అగ్రస్థానంలో నిలిచిన గుండాల గురుకుల కళాశాల విద్యార్థులు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- మంగళవారం విడుదలైన మొదటి, ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో యు ఆర్ జె సి గుండాల గురుకులం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 30 మందికి గాను 30 మంది ఉత్తీర్ణత సాధించి వందశాతం ఉత్తీర్ణత సాధించారు.అదేవిధంగా ఆర్ జె సి గుండాల గురుకులం ద్వితీయ సంవత్సరం లో 76 మందికి గాను 75 మంది ఉత్తీర్ణత సాధించి 99 శాతం ఉత్తీర్ణత సాధించారు.మొదటి సంవత్సరం లో ఆర్ జె సి లో 75 శాతం, యు ఆర్ జె సి లో 73 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో లో బీ. సతీష్ 895 మార్కులు, కే. ప్రశాంత్ 847 మార్కులు, బైపీసీలో జె. భరత్ కుమార్ 863 మార్కులు , బీ.భోజ్య కుమార్ 837 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీ లో కే. హేమంత్ 797 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం ఎంపీసీ లో బీ.సాంబశివరావు 408 మార్కులు, బైపీసీలో మొక్కటి సుశాంత్ 373 మార్కులు, సీఈసీలో జీ. లక్ష్మణ్ 385 మార్కులు అత్యధిక మార్కులు



సాధించారు.ఈ ఉత్తీర్ణత సాధించటంలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ,సలహాలు, సూచనలు అందించిన ఐటీడీఏ పీవో బీ.రాహుల్ కి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రీజియన్ కోఆర్డినేటర్ కె.నాగార్జున రావు కి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయం లో ప్రత్యేక భూమిక వహించిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విప్పా సత్యనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ ఏ. రామచంద్రరావు, స్కూల్ ప్రిన్సిపాల్ ఈ. సురేష్, వైస్ ప్రిన్సిపాల్ కె.జ్యోత్స్ని దేవి,అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రభంజనం



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్): - భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని విద్యార్థులు చరిత్ర సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని మార్కులను సాధించి ప్రభంజనం సృష్టించారు.. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎండి తబస్సుమ్ 993/1000 జ్యోత్స్న ప్రియ, 993/1000 కొవ్వూరి జాహ్నవి, ప్రియ 991/1000 మార్కులు సాధించి చరిత్ర సృష్టించగా బి మోక్షిత 990/1000 అదేవిధంగా బైపీసీ విభాగంలో బి గ్లోరీ 992 /1000 మార్కులతో సంచలనాలను సృష్టించారు.మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ శ్రీ 468/470 ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకును కైవసం చేసుకోగా బైపీసీ విద్యార్థిని అయిన బిట్ల హాసిని 438/440 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనివిని ఎరగని స్థాయిలో మార్కులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను పలువురు విద్యావేత్తలు మేధావులు అభినందిస్తున్నారు.

**ఉత్తమ విద్యా బోధనతోనే మంచి ఫలితాలు సాధ్యం...**

**విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు..**

అనుభవం కలిగిన ఉత్తమ విద్యా బోధనను అందించడమే ఉపాధ్యాయులతో కాకుండా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత స్థిరత చూపడం వల్లనే రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థులు సాధించగలిగారని ఆ సంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాసరావు వరప్రసాద్ మాగంటి రమేష్ బాబులు తెలిపారు ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా కళాశాలలో ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడారు.. గత 40 ఏళ్ల నుండి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించగలుగుతున్నామని అన్నారు. మారుతున్న టెక్నాలజీని అందించి పుచ్చుకుంటూనే శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిలోని పరీక్ష భయాన్ని పోగొట్టేందుకే ప్రాణాలికే బద్ధకంగా రోజువారి పరీక్ష విధానాన్ని అవలంబిస్తూ వెనుకబడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్థమయ్యే రీతిలో విద్యా బోధనను అందించడమే లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రత్యేక త అని తెలిపారు..అలాగే లిటిల్ లిటిల్ లవర్స్ విద్యా సంస్థల కాలేజీలు విశాలమైన తరగతి గదిలో హల్దాదకరమైన వాతావరణంలో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యాబోధన అందించడం వల్లనే ప్రతి సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల అగ్రస్థానంలో నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది తెలువడిన పరీక్ష ఫలితాలతో మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమిష్టంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్లు ప్రసాద్ బాబు,రమేష్ బాబులు హామీ ఇచ్చారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థుల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు అదేవిధంగా అంతటి విజయానికి విచ్చేసిన కళాశాల అధ్యాపక బృందాన్నిశాలలతో సత్కరించే అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# 23వ, వార్డ్ కూలీ లైన్‌లో 12 కరెంట్ పోల్స్, కరెంట్ తీగలు నిర్మాణం

**మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో త్రీఫేస్ కరెంటు తక్షణం నిర్మించాలని మాజీ కౌన్సిలర్, సౌత్ సెంట్రల్ రైల్వే డి .ఆర్. యుసిసి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 23 వార్డ్ కూలి లైన్ లో డాక్టర్ నాగరాజు హాస్పిటల్ వెనుక ఉన్న కుమ్మరి వాడలో, డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ కుప్పాల మల్లమ్మ లైన్ లో త్రీ పేస్ కరెంటు, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని తాను గతంలో విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించగా నిధులు కేటాయించి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అవి ఇంతవరకు నిర్మాణం కాలేదని తక్షణం త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి లో వోల్టేజి సమస్య లేకుండా చూడాలని, తీవ్ర ఎండాకాలం దృశ్య 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించారు. అర్హులైన పేదలందరికీ 200 యూనిట్స్ ఉచిత కరెంటుతో పాటు ప్రజలకు24 గంటల కరెంటు అందిస్తూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులుపొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు లను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, వార్డు పెద్దలు కత్తెర రవీందర్, మోహన్ రావు, గూడెం కృష్ణ, ఎం. బుచ్చి రాములు, ఆకుల నరసయ్య, వెంకట్, ఫైజుద్దీన్, పురుషోత్తం, శ్రీనివాస్, శేఖర్ ,గౌస్, కుంట రవీందర్, సలీం, కాసిం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సార్ ఇల్లు ఇస్తానని మాట ఇచ్చారు ఆచరణలో మరిచారు

**అర్హత కలిగిన వారిని వదిలేసి అనర్హులకు ఎలా ఇస్తారు**

**మద్దుకూరు గ్రామంలో ఇండ్లు రాని ఎస్సీ, ఎస్టీ, నిరుపేదలు నిరసన**





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- ఎమ్మెల్యే సార్ గెలుపొందిన కొన్ని రోజులకే మా ఇంటికి వచ్చి మా ఇంటి పరిస్థితిని చూసి ఇందిరమ్మ ఇంటి పథకం అమలు కాగానే మొదటి ఇల్లు మీకే ఇస్తానని మాట ఇచ్చి ఇప్పుడు వచ్చిన జాబితాలో తన పేరు రాకపోవడం ఏంటని కాంపాటి మల్లమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొంతమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేర్లు రాలేదని గ్రామంలో నిరసన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తాము పూరి గుడిసెల్లోనే ఉంటున్నామని. ఇదే విషయం అధికారులు స్వయంగా పరిశీలించి ఫోటోలు తీసుకుని తమ పేర్లను జాబితాలో చేర్చారని. కానీ నేడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు విడుదల చేసిన జాబితాలో తమ పేర్లు తీసేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిన వారికి మళ్లీ ఈ జాబితాలో పేర్లు వచ్చాయని. అవి ఎలా వస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా కాంపాటి మల్లమ్మ మాట్లాడుతూ... ఎమ్మెల్యే గెలుపొందిన తర్వాత ఎమ్మెల్యే గారు స్వయంగా తన ఇంటికి వచ్చి నా కూతురు కల్యాణ లక్ష్మి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. అదే సమయంలో నా ఇంటి పరిస్థితిని చూసి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ఇల్లు నీకే ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తన పేరు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేసింది ఎమ్మెల్యే సారు మీరే నాకు న్యాయం చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరింది. నిరసన తెలిపిన వారిలో సంగుర్తి శారద, సంగుర్తి రమేష్, కాంపాటి శ్రీకాంత్, రాయల నరేష్, దుర్గ, రాజమ్మ, పద్దం జయ, కాంపాటి మౌనిక, చెంగల మరియమ్మ, కాంపాటి సుశీల, కొమిజర్ల విజయలక్ష్మి, కాంపాటి కవిత, నాగమణి, ప్రవీణ్, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా లెనిన్ జయంతి, ఎమ్మెల్యే పార్టీ దినోత్సవ వేడుకలు



ఇల్లందుటౌన్, సూర్య మేజర్ న్యూస్.)- రష్యా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ జయంతి,సిపిఐఎం ఎల్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఇల్లెందులో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయం ఆవరణలో సిపిఐ(ఎమ్-ఎల్)న్యూ డెమొక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పట్టణంలోని సత్యనారాయణపురంలో పార్టీ పట్టణ నాయకులు మండల వెంకన్న జెండా ఆవిష్కరణలు చేశారు.పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి పార్టీ పట్టణ నాయకులు కొండపల్లి శ్రీనివాస్,రాసాల లింగం,బొగ్గారపు రాజు,గుళ్ళ సదయ్య,రావూరి ఉపేందర్ రావు,టి.లాలు,డి.మోహన్ రావు,రామిశెట్టి నరసింహారావు,కొప్పుల శ్రీనివాస్,మండల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుదేవ్ విద్యార్థుల ప్రతిభ వెలకట్టలేనిది

**పరిటాల వెంకట రమణ,మండల విద్యాశాఖాధికారి**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల కేంద్రంలోని గురుదేవ్ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభ వెలకట్ట లేనిదని మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకట రమణ పేర్కొన్నారు.మంగళవారం గురుదేవ్ విద్యాలయంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానసిక, శారీరక వికాసానికి దోహదపడే ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లోగురుదేవ్ విద్యాలయం విద్యార్థులను భాగస్వాములను చేయడం సంతోషదాయకం అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్ ని అభినందించారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతిగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చర్ల సిఐ ఎ.రాజు వర్మ, ఎస్సైలు ఆర్. నర్సిరెడ్డి పి.కేశవ రావు,డిస్ట్రిక్ట్ స్కౌట్ కమిషనర్ యు.ఆనంద్ కుమార్,స్కౌట్స్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ఎం.భరతమాత,స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ పి.వెంకట రమణ, ఆర్గనైజింగ్ కమిషనర్ జి.చలపతి, విద్యాలయం అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం.వి. ఎస్.సుబ్రమణ్యం, జి.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ డే వేడుకలు

### - సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ...

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ డే వేడుకలు కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ చీపు.బాలకృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ప్రపంచ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ ఆవిష్కరణ దినోత్సవం అనేది ఐక్యరాజ్యసమితి సారధ్యంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్-21న జరపటం జరుగుతుందని మరియు దీనిని గ్లోబల్ గోల్స్ అనికూడా పిలుస్తారని చెప్పారు. అయితే ప్రపంచ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ అనేది విద్యార్థినీ, విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను కొత్త కొత్త ఆవిష్కరణలను వెలికి తీయాలనే ఉద్దేశంతో వీటిని నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ హెడ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు కొత్త కొత్త వర్గాలలో మార్గాలను అన్వేషించడంలోనూ వాటిని అమలు చేయడంలోనూ ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఈ సృజనాత్మక ప్రక్రియ వివిధ దశలతో రూపొందించ ˇబడింది. తయారీ, ఇంక్యుబేట్, ఇల్యూమినేషన్, మూల్యాంకనం మరియు అమలు. సృజనాత్మక ప్రక్రియ యొక్క తయారీ దశ తరచుగా పరిశోధనలను సేకరించడం మరియు లక్ష్యాలను నిర్వచించడంతో ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రా మికవేత్త, విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ విద్యార్థినీ






,విద్యార్థులకు అభినందనలు తెలియజే సారు. కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల ఇన్స్టి ట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ హెడ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ వూటు కూరి.శేషారత్నకుమారి , కళాశాల ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీ చీపు.బాలకృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ , అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠశాలలో (అంగన్వాడీ కేంద్రంలో) మెదడు ఎలా పనిచేస్తుంది??

### -పిల్లలకు పాఠ్యాంశం బోధించిన.. అంగన్వాడీ కార్యకర్త..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రిల్ 22)మండల పరిధిలోని పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గిద్దవారిగూడెం-2ఏడబ్ల్యుసిలో షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో ఉచిత పాఠశాలలో సంసిద్ధత కార్యకలాపాలు గురించి ముగ్గురు పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించుట గురించి,ఎల్కేజీ యూకేజీ పాఠ్యాంశాల గురించి గురించి పిల్లలు యొక్క బ్రెయిన్ ఎలా పనిచేస్తుంది అనే అంశంపై అంగన్వాడి కేంద్రాల్లో ఏడబ్ల్యుటి పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పించే విధానం గురించి తల్లులకు వివరించడం జరిగింది మేడం ఈ కార్యక్రమానికి గిద్దవారిగూడెం ఏడబ్ల్యు శాంతి బల్లునగర్ తండా ఏడబ్ల్యు కుమారి మధురానగర్ ఏడబ్ల్యు సుజాత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఆర్ఆర్ఆర్ వెంట కాంగ్రెస్ నేత ముస్తఫా

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం ఖమ్మం నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎంపి ఖమ్మం రైల్వే స్టేషన్ ను సందర్శించారు. పెండింగ్ లో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎఫ్ సి ఐ గోడన్ లో హమాలీ ల సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయుకులు మహమ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వారం రోజులుగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు..





**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

ఏప్రియల్ 22) మండలంలో వారం రోజులుగా కొనసాగుతున్న గాలి కుంటు నివారణ వ్యాధి టీకాల కార్యక్రమం సింగరేణి మండలంలో గత వారం రోజులుగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి మద్దిబోయిన ఉపేందర్ తెలిపారు.మంగళవారం మండల పరిధిలోనే విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ సంబంధించిన టీకాలకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్యామల,రవికుమార్,రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య పరిరక్షణకు పోరాటం.. చింతల రమేష్

### -హలో విద్యార్థి 25న ఛలో ఖమ్మం.

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 22)ప్రభుత్వ విద్యతోనే సమాజంలోని వివక్షత పెకిలించటం సాధ్యమని,ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ లు ఉద్యమిస్తున్నాయని డీవైఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యులు చింతల రమేష్అన్నారు.ఖమ్మంలో ఈనెల 25,26,27 తేదీలలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల జయప్రధానికి కారేపల్లి మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి ఖమ్మంలో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుతున్నాయన్నారు.ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 33 జిల్లాల ప్రతినిధులు వస్తున్నారనిస వీరితో పాటు రాష్ట్ర,సెంట్రల్ యూనివర్సిటీల నుండి ఎంపికైన ప్రతినిధులు హాజరువుతున్నారని ఆయన తెలిపారు.ఈ మహాసభలలో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై,సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనకు ఉద్యమాల గుమ్మం ఖమ్మం కానుందన్నారు.రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా ఏప్రిల్ 25న వేలాదిమంది విద్యార్థులతో విద్యార్థి మహాప్రదర్శన,బహిరంగ సభ జరుగుతుందని,విద్యార్థి లోకం అధిక౮గా హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైయఫ్ఐ,ఎస్ఎఫ్ఐ నాయకులు దొంతు గణేష్,ఉపేంద్రచారి, సాయి,జగదీష్,జానీ,నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో వికసించిన తేజం

### -సోషల్ వెల్ఫేయిర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో టాపర్ గా నిలిచిన స్టూడెంట్

### -ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 468 మార్కులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




< TG ఇంటర్ పరీక్షా ఫలితాలు 2025

Hall Ticket : 2543119854
Name : PERABOINA DHANALAKSHMI
Total : 468

ఇంటర్ ఫలితాల కోసం డౌన్లోడ్ way2news

| | SUBJECT | marks | status |
|---|---|---|---|
| 1 | ENGLISH | 79 | P |
| 2 | TELUGU | 99 | P |
| 3 | MATHEMATICS IA | 75 | P |
| 4 | MATHEMATICS IB | 75 | P |
| 5 | PHYSICS | 60 | P |
| 6 | CHEMISTRY | 60 | P |
| 7 | ENGLISH PRACTICALS | 20 | P |

Download Share

Please Take A Screenshot & Share Disclaimer

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన పేరబోయిన ధనలక్ష్మి అనే విద్యార్థిని నేలకొండపల్లి సోషల్ వెల్ఫేయిర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో విద్యనభ్యసించి ఇంటర్ ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన స్టూడెంట్,తల్లి సూతరి కూలీగా పనిచేస్తూ తన ఇద్దరు కుతుళ్ళను ప్రభుత్వ గురుకులలో చదువించడంతో....తల్లి కష్టం ను అర్థం చేసుకున్న ధనలక్ష్మి చదువులో ముందంజలో రాణించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ రిజల్ట్స్ లో అత్యధిక మార్కులు సాధించిన స్టూడెంట్ ధనలక్ష్మి ని,ఆమె తల్లి ఉమా,తాతా తురక రామచందర్ రావు లను గురుకుల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి శాలువతో ఘనంగా సత్కరించారు. సత్కార కార్యక్రమంలో లెక్చరర్లు జె.సుధారాణి, పి.ప్రభాకర్,వై.అనూష,దుర్గా పాల్గొన్నారు.

# ఈనాటి చదువుతోనే - రేపటి మీ బంగారు భవిష్యత్

**౧- డాక్టర్ మట్టా, - యు పీ ఎస్ స్కూల్ యానువల్ డే కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి పాత సెంటర్ లో గలా యు పి ఎస్ స్కూల్ నందు మంగళ వారం నాడు యానువల్ డే కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని వారు మాట్లాడుతూ ఏం ఎల్ ఏ MLA రాగమయి దయానంద్ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిచటం జరిగింది అని ఆ నిధులు ద్వారా విద్యార్థిని, విద్యార్థుల కు ఉపయోగకరమైన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టాలి అనిప్రిన్సిపాల్ కు మరియు ఉపాధ్యాయులను కోరారు. చిన్నారులు మంచిగా చదుకోవాలి అని ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎం ఈ ఓ , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, కమల్ పాషా, షరీఫ్ మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



వైరా మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు .నర్సరీ నుండి 7 వ తరగతి వరకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో నర్సరీ నుండి 7 వ తరగతి వరకు గల విద్యా ర్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ద్వారా మంచి ఉల్లాసాన్ని అందించడానికి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం పట్ల విద్యార్థుల హర్షం వ్యక్తం చేశారు. ఇంత చిన్న పిల్లలకి గ్రాడ్యుయేషన్ డే అనేది మేము ఎప్పుడూ చూడలేదు డిగ్రీలు చదువుతేనే గ్రాడ్యుయేట్ పట్టా ఇచ్చేవాళ్ళు. అన్ని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ పాఠశాల మాత్రం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని ఏర్పాటు చేసి వాళ్ళని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. పిల్లలు ఇంత చిన్న వయసులోనే జనరల్ నాలెడ్జ్ సంబంధించిన విషయాలు నేర్చుకోవడం చాలా అద్భుతంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, సిబ్బంది,తదితరులు. పాల్గొన్నారు.

# వైరా అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య సంరక్షణ

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



చిన్నారులు గర్భిణీలు బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యాన్ని వివరించేం దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యం లో వైరా బ్రాహ్మణపల్లి-1 అంగన్వాడి టీచర్ పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈనెల 8 నుంచి ప్రారంభమైన అవగాహన సదస్సులు 22 వరకు కొనసాగించారు. పోషకాహార లోపంతో కలిగే నష్టాలను వివరించారు. ప్రతి తల్లికి మొదటి 1000 రోజుల గురించి అవగాహన, ఖర్చుతో పోషకాలు ఉన్న ఆహారం ఏ విధంగా తయారు చేసుకోవాలో తల్లులకు స్టాల్స్ పెట్టి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి దేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాబు, సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, బీ జాన్సి,సరిత, కళాజాత బృందం, అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెనుబల్లి జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు

## - కాలేజీ టాపర్ వర్ధ బోయిన మోహన్ ప్రియ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**






పెనుబల్లి జూనియర్ ప్రభుత్వ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో విద్యార్థిని వర్ధ బోయిన మోహన్ ప్రియ 971/1000 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచింది. మొదటి సంవత్సరం ఎంపీసి విభాగంలో ఎస్.కె అరీఫ్ 443/470 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం సాధించాడు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. పెనుబల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సొంగ స్పందన 950/1000, కొల్లిపాక జీవన 949/1000, కొప్పుల గౌతం 945/1000, సిఇసి విభాగంలో కాక యోజిత 822/1000, బానోతు కృష్ణ త్రిష 821/1000 ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రొద్దుటూరులో ఘనంగా ధరిత్రి దినోత్సవం....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :**



ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరులోని ప్రాథమిక పాఠశాలలో ఈ దినోత్సవం ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ సలవాది రామారావు గారు హాజరై, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భూమిని సంరక్షించడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కృషి చేయాలి. ప్రతి విద్యార్థి తన పుట్టినరోజున ఒక మొక్క నాటేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి," అని సూచించారు. మానవ తప్పిదాల వలన ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు "సేవ్ ఎర్త్ - సేవ్ లైఫ్", "చెట్లను నాటి - పర్యావరణాన్ని కాపాడండి" వంటి నినాదాలతో చైతన్యవంతంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దేవరకొండ సైదులు గారు మాట్లాడుతూ, "భూమిని చల్లగా ఉంచడం ద్వారా భావితరాలకు మంచి భవిష్యత్తును అందించవచ్చు. అందుకే చెట్లను నాటి వాటిని సంరక్షించాలి," అని వివరించారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు డి. కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ వేడుక పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడంలో మైలురాయిగా నిలిచింది.

# అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

## -తన్విక కలెక్షన్ ప్రారంభం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను,తన్విక కలెక్షన్ ను సగర్వంగా ప్రారంభించింది. ఈ శుభసందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ, నమ్మకం శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోంది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25 శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ ఫోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ . ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టడానికి ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణెం. అందిస్తోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులు తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10 శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు . బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చు. బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ ధర ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానినే తుది ధరగా నిర్ణయిస్తారు తద్వారా కస్టమర్లకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుంది. అక్షయ తృతీయ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద 'తన్విక' అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి. దైవత్వం నుండి ప్రేరణ పొంది, నిష్కళంకమైన హస్తకళ్ళ ద్వారా జీవం పోసుకున్న ఈ ఆభరణాలు సేకరణలు అద్భుతమైన కొత్త డిజైన్లను అందిస్తున్నాయి. డాక్టర్ రాధిక, డాక్టర్ దివ్య, సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆకాంక్ష,, స్టోర్ హెడ్ విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నీ హాథ్, షోరూం మేనేజర్ రామారావు హెచ్.ఎన్ ఏ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలలో శ్రీచైతన్య ప్రభంజనం

## -విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ శ్రీవిద్య





**ఖమ్మం ఎడ్యుకేషన్ సూర్య ఏప్రిల్ 22 :**
ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య అన్ని విభాగాలలో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ శ్రేణి మార్కులతో రికార్డ్ స్థాయిలో ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 994/1000 స్టేట్ ఫస్ట్ మార్కులతోను ముగ్గురు విద్యార్థులు , జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా 7గురు విద్యార్థులు 468/470 స్టేట్ టాప్ మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ బైపిసి విభాగంలో 992/1000 మార్కులతో ఇద్దరు విద్యార్థులు అదేవిధంగా జూనియర్ బైపిసి విభాగంలో విద్యార్థులు 438/440 మార్కులను సాధించి అత్యుత్తమ మార్కుల వరదను సృష్టించారు, దీనితో పాటుగా ఆర్ట్స్ విభాగంలో జూనియర్ ఎంపీసీ విభాగంలో 492,491 మార్కులతోను, జూనియర్ సిఇసి విభాగంలో 488/500 మార్కులతో, సీనియర్ హెచ్ ఇ సి విభాగంలో 980/1000 మార్కులును సాధించి రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుడిటింపజేశారని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ దశలో విద్యార్థుల సామార్థ్యాలకు అనుగుణంగా సరైన ప్రణాళిక ఏర్పరచి, జాతీయస్థాయిలో బెస్ట్ అనదగ్గ లెక్చరర్స్ ౖ శిక్షణ ఇవ్వడం వల్ల తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇటు ఇంటర్ ఫలితాల్లో స్టేట్ మార్కులతో అటు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీపరీక్షలలో ఆలిండ ియా అత్యుత్తమ ర్యాంకులు సునాయసంగా సాధిస్తూ తెలంగాణ ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టస్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి. హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి. యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

# ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రభంజనం



**ఖమ్మం ఎడ్యుకేషన్ సూర్య ఏప్రిల్ 22 :**
ఈ రోజు ప్రకటించిన జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని యాజ మాన్యం ఒక ప్రకటన లో తెలిపింది. ఈ సంధర్భంగా రెజొనెన్స్ం కళా శాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్ రావు మాట్లాడు తూ, ఇంతటి ఘనవిజయంసాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అనుభ వజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్ మెంట్ ఈ విజయానికికారణమని తెలియజేసారు. ఇంతటి ఘనవిజయం సాధిం చిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఈ సంధర్భంగా అభినం దించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం యం.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు డి.హారిక 466/470,ఇ.తిరుపతమ్మ 466/470, వి. తన్మయి 466/470, టి. సరెగము 466/470, బి.వి.ఎస్. వర్షిత 466/470,ఎ. వర్షిణి 466/470, ఎం. విగ్నేష్ 466/470, షేక్.అనీఫా 465/470, ఎల్. రామ్మోహన్ రెడ్డి 465/470, ఎం.మన్విత శ్రీ465/470, ఎం.భవ్య శ్రీ 465/470,ఎన్. వివేక్ 465/470, బి. చరిష్మా 465/470, 460 కి పైగా 102 మంది విద్యార్థులు,యం.పి.సి నందు 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 406 మంది పైగా ఉండటం విశేషం. ఇంటర్ ప్రథమ సంవత్సరం బై.పి.సి. విభాగంలో కె.హారిక 436/440,, జి.నిస్సి డెనీల 434/440, కె.అదితి 434/440,బి.దివ్యశ్రీ 432/440, సి. హెచ్.ధన్యత 430/440, ఎం.ధరణి 428/440, షేక్. ఫరీన్ 427/440,కె.శ్రీకళ 425/440,కె.వర్షిత 422/440. 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 31 మంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం యం.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు బి.నిహారిక 992/1000,యం.ప్రేమ్ సాయి 992/1000, ఎ.లహరి 991/1000, రోహిణి 991/1000, చరిష్మా 990/1000, స్వామిం సాయి కీర్తన్ 990/1000, వీరితో పాటు 950 పైగా మార్కు లు సాధించిన విద్యార్థులు 169 మంది పైగా ఉండటంవిశేషం. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు ఎన్. జాహ్నవి 989/1000,ఎ.జాహ్నవి 981/1000, డి. ఉషశ్రీ 980/1000, టి. హాసిని 973/1000, సిహెచ్. మణికంఠ 972/1000 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 22 మంది. ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి చక్కటి ప్రణాళి కాబద్దమైన బోధన వలన మాత్రమే ఇది సాధ్యమైనదని,జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో సైతం అద్భుతమైన ఫలితాలని సాధిస్తూ ఒక విలక్షణమైన విద్యాక్షేత్రంగాం వెలుగొందుతూ తన ప్రతిభను చాటుకు ంటుందని, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్రావులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకుఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్ గారు మరియుకె. శ్రీధర్రావు , ప్రిన్సిపాల్స్ వి. సతీష్, భాస్కరెడ్డి, శాంతి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విజయ కేతనం

## -కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ల హర్షం



**ఖమ్మం ఎడ్యుకేషన్ సూర్య ఏప్రిల్ 22 :**
ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను కె .హాసిని 994, ఎ.ప్రియంబిక 993, సాయిసంజన – 993, స్ఫూర్తి 993, చందాన 991, సంతోష్రెడ్డి 991 మార్కులు సాధించారు.బైపిసి విభాగంలో 1000 మార్కులకుగాను బి .జ్యోత్స్న –994, కె .నవ్యశ్రీ – 988 మార్కులు సాధించారు. జూనియన్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470మార్కులకుగాను భువనకృతి 468, పవిత్ర 468, హర్షిత్ –467, వెంకటేశ్వర్లు 467 ,సాయిసాత్విక – 467, రాజిలక్ష్మి–467, లక్ష్మి – 467, భరత్ కుమార్ 467, భానురమ్య 467, చందాన –467, హర్షవర్ధన్– 467 మార్కులు సాధించారు. సమిష్టకృషితో నేరాష్ట్రస్థాయిమార్కులుకార్పేరేట్ స్థాయి ధీటుగా ఇంటర్ పరిక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి అత్యధిక మార్కులు రావడానికి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తలిదండ్రులు అధ్యాపకులు సమిష్ట కృషితోనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ హర్షం వ్యక్తం చేశారు.ల కళాశాల డైరెక్టర్లు మార్చవరపు కొస్తేశ్వర రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు (వై.వి) , ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఎల్లూరి వంశీ కృష్ణ ఎ ఓ నిరంజన్ కుమార్ , అధ్యాపక బృందం విద్యార్థులకి అభినందనలు తెలియజేదారు .

# ఇంటర్ ఫలితాలలో న్యూ విజన్ విజయ దుందుభి

## -విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ హర్షం



**ఖమ్మం ఎడ్యుకేషన్ సూర్య ఏప్రిల్ 22 :**
ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభిని మ్రోగించి, రాష్ట్రస్థాయి టాప్ మార్కులు సాధించి ఐ.ఐ.టి, మెయిన్స్, అడ్వాన్స్, నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంటర్మీడియట్ ఫలితాలలో కూడా తమ ఆధిపత్యాన్ని సాదించిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ హర్షం వృత్తం చేశారు.జూనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 500 మంది విద్యార్థులు గాను 470 మార్కులకు 468 మార్కులు కె. నేహ శ్రీ ఎస్. సిరినంజన 467, డి. శ్రీ జయదీప్ కుమార్ 467, సి.హెచ్. ఆదిత్య శ్రీవాత్సవ 467, కె. రూపిక – 467, జి. రిషిక్ తేజ 467, బి. శ్రీకరణ్ – 467, ఎమ్.డి. అస్లాం హంజా 467, టి. మన్విత తేజు 467, ఆర్. సిరి చందన – 467, ఎమ్. గీతిక శ్రీ 467 మరియు బై.పి.సి. విభాగం నుండి 75మంది విద్యార్థులు గాను 440 మార్కులకు ఎమ్.డి. ఇనాస్ 436, టి. గోమతి 435, కె. గుణశేషు 434, బి. శశాంక్ 434 సాధించారని అదేవిదంగా సీనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 500 మంది విద్యార్థులు గాను 1000 మార్కులకు 993 జి. లలనిక చౌదరి, జి. రిషిత – 993, సి.హెచ్. నిషిత – 993, ఈ. వేద సంహిత – 993 మరియు బై.పి.సి. విభాగం నుండి 76 మంది విద్యార్థులు గాను అర్. రూపశ్రీ 993, ఆర్. శీతల్ 992, పి. సంహిత – 991 మార్కులు సాధించారని తెలిపారు.రాష్ట్రస్థాయి మొదటి 10 టాప్ మార్కుల్లో జూనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 63 మంది విద్యార్థులు, జూనియర్ బై.పి.సి. విభాగం నుండి 16 మంది విద్యార్థులు, సీనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 49 మంది విద్యార్థులు, సీనియర్ బై.పి.సి. విభాగం నుండి 20 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వరిమిత సంఖ్య గల విద్యార్థులతో సాధించిన ఘన విజయం ఇది అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, అకడమిక్ డైరక్టర్ సి.హెచ్. కార్తిక్, డైరక్టర్ గోపిచంద్ అభినంధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపక బృందం పాల్గొని అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం





**వైరాసూర్యమేజర్ న్యూస్:**
2025 సీనియర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ విభాగం లో షేక్. సానియా 989/1000షేక్. రియాజ్ 986/1000బైపీసీ విభాగంలోజి. భాగ్య లక్ష్మి 943/1000షేక్. నగీనా 920/1000సిఈసి విభాగంలో ఎం.గౌతమీ 933/1000ఎం. శ్రావణి 909/1000 హేచ్.ఈ.సి విభాగంలోఎం డి. ఫరీనా 826/1000,ప్రథమ సంవత్సరంలోఎంపీసీ విభాగంలో షేక్. రూబీనా 442/440, ఎం. నాగ స్రవంతి 423/440, బైపీసీ విభాగంలో తేజ శ్రీ 389/440, సీఈసి విభాగంలో షేక్. అప్సనా 394, షేక్. అప్సనా బేగం 389, మార్కులు సాధించరని విద్యా సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత కరెస్పాండంట్ సంక్రా%శీ%తి రవి కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ రావు, లింగ రావు, అధ్యాపకులు వేణు, రాము, చైతన్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వంట మేస్త్రి మృతి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



కందిమల్ల వారి బంజరు గ్రామంలో విషాదం నెలకొంది. వడదెబ్బ తగిలి వంట మేస్త్రి మృతి చెందిన విషాద ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కందిమల్ల వారి బంజర గ్రామానికి చెందిన తుమ్మల పల్లి సత్యనారాయణ (43) సోమవారం సాయంత్రం వంట చేయడానికి వెళ్లి వడదెబ్బకు గురై అస్వస్థకు గురయ్యాడు. మంగళవారం తెల్లవారుజామున తిరువూరు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఇంటర్‌లో టేకులపల్లి మోడల్ స్కూల్ ఉత్తమ ఫలితాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..



టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఏంట్రా తీసే సంవత్సరాలు సీఈసీ విభాగంలో ఈ లక్ష్మీ ప్రసన్న 958/1000 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. తీసే సంవత్సరం ఎంపీసీ విభాగంలో సిహెచ్ సౌజన్య 902/1000, కుసుమ రాణి 857/1000, ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో బి ఝాన్సీ863/1000, జి శాలిని 837/1000, మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో సీఈసీ విభాగంలో కే రూప శ్రీ 452, టి. గోపిక 446, మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో జై ఇందుప్రియ 424, ఓ భార్గవి 418, బి. స్పందన 408, మొదటి సంవత్సరం బైపీసీలో ఎస్ వేణు శ్రీ 397, సిహెచ్ అక్షర 385, పి నాగస్ఫూర్తి 384, మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. టేకులపల్లి మోడల్ స్కూల్లో ప్రథమ సంవత్సరం 83 శాతం, ద్వితీయ సంవత్సరం 75శాతం, ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ టిబి రూపస్ తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాలలో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజి విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యద్భుత ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులతో విజయ ధుందుబి మ్రోగించారు. ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ నందు స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు 1) ఎ.హర్షిత(467/470), 2) సిహెచ్.హిమజ(466/470), 3) పి.నాగసాయి అనిరుద్ వర్మ(466/470), 4) జి.గాయత్రి(465/470), 5) యన్.సిహెచ్.సుషాంక్(465/470), 6) వై.శ్రీరామ్(465/470), 7) బి.బ్రాహ్మణి(464/470) మార్కులతో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచి, 75 మంది విద్యార్థులకు గాను 450 పైగా 30, 425 పైగా 47 మరియు 400 పైగా 57 విద్యార్థులు అత్యధిక మార్కులతో అత్యున్నత ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించి ఆశీర్వదించడం జరిగింది.అభినందన కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ అత్యున్నత మార్కులు సాధించిన ఉత్తీర్ణులైన విద్యార్థులందరిని అభినందిస్తూ సామాన్య విద్యార్థులు కూడా అసామాన్య ఫలితాలను సాధించగలిగేలా కృషి చేస్తున్నామని వారు భవిష్యత్తులో జరగబోయే మేయిన్స్, అడ్వాన్స్, యం.సెట్. వంటి పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరచి ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్లను సాధించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేస్తుందని తెలియజేసి అందరికి అభినందనలు తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించి ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోము ఖాభివృద్దే ధ్యేయంగా నూతన ఆవిష్కర ణలకు ముఖ ద్వారంగా ఉంటూ విద్యా ర్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొం దిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని, విద్యార్థులు, తలిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందిచారు.

# సాధారణ విద్యార్థులలో అసాధారణ ఫలితాలు సాహితి కే సొంతం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



మంగళవారం ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాహితి సొంతం చేసుకుంది. ఎం.పి.సి జూనియర్ విభాగంలో 470 మార్కులకు గాను 441 బి. శ్లోక, 438 కె. జాగృతి సాధించారు. బై పి.సి జూనియర్ విభాగంలో 440 మార్కులకు గాను పై టీనా 417, ఆర్. నవోత్రి– 401 మార్కులు సాధించారు. సి.ఇ.సి జూనియర్ విభాగంలో 500 మార్కులకు గాను వి. హరినాథ్ 404, ఎ. వైష్ణవి 40 4 మార్కులు సాధించారు. సినియర్ ఎం.పి. సి విభాగంలో 1000 మార్కులకు గాను ఎ. సిరివల్లి – 968, జి. కీర్తి ప్రియ 962 మార్కులు సాధించారు. బై. పి.సి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను బి. తేజస్విని – 958, కె. నందిని950 మార్కులు సాధించారు. సి.ఇ.సి సీనియర్ విభాగంలో 1000 మార్కులకు గాను . మహర్షి – 911, సి. హెచ్. దోలిక రమ్యశ్రీ – 88 7 మార్కులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మెన్ కె. నాగేశ్వరావు, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డైరెక్టర్ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య అధ్యాపక, అద్యాపకేతర బృందం అభినందించారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### –ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

### –మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజల సమస్యలపై ధర్నా.. సిపిఎం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 22)మండలంలో పల్లె గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికై,ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.తహసిల్దార్,మండల అభివృద్ధి అధికారిలకు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రసంగిస్తూ గత 15 రోజులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి మండలంలోని వివిధ గ్రామాలలో సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సర్వేలో వచ్చిన సమస్యలపై పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం లు సమర్పించడం జరిగింది. అయినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మండల తాసిల్దార్ కార్యాలయం ముందు బాధితులతో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి మండలంలో గ్రామాలలో పారిశుద్ధ్యం,డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని వీధిలైట్లు,అంతర్గత రహదారులు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం వలన పాలన మంచిగా లేదని, సుమారు లక్ష మంది జనాభా కలిగిన వైద్య సౌకర్యం లేదని50 పడకల ఆసుపత్రి రావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చాలని,గిరిజన గిరిజనేతర పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని,పోడు సాగుదారులకు కరెంటు సాగునీటి సౌకర్యం కల్పించాలని, ఎర్రబోడు పోడు ప్లాంటేషన్ సాగుదారుల సమస్య పరిష్కారం కావాలని పేర్కొన్నారు.మండలంలో అనంతారం గేటు నుండి చీమల వారి గూడెం వరకు, రేగుల గూడెం నుండి రామకృష్ణాపురం వరకు,రేలకాయలపల్లి నుండి ఫైల్ తండా వరకు, మాణిక్యారం నుండి మట్ల గూడెం వరకు %దీ% రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు.మాదారంలోని ఎస్సీ సామాజిక తరగతికి చెందిన బేడ బుడగ జంగాలు అత్యంత పేదరికంలో జీవిస్తున్నారని అంతర్గత రహదారులు పక్కా ఇండ్లు లేక రేకులు దేరాల కొంపలలో జీవిస్తున్నారని ప్రత్యేక సమస్యగా భావించి వారికి ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు సింగరేణి మండల కేంద్రం లో అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. మాదారం డోలమైట్ సింగరేణి సంస్థల ద్వారా అభివృద్ధి నిధులు తీసుకువచ్చి పరిసర గ్రామాల కు మరియు మండల కేంద్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు వెంటనే అమలు చేయాలని 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు పెరిగిన పెన్షన్లు కొత్త పెన్షన్స్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు వృత్తిదారులకు అందడం లేదని వెంటనే విడుదల చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, 2023 డిసెంబర్ నుండి రైతు భరోసా మూడు సీజన్లు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, 2023 డిసెంబర్ నుంచి



పెంచిన పెన్షన్లు పెన్షన్ దారుల ఖాతాలలో జమ చేయాలని, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, గ్యాస్ సబ్సిడీ, భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని, చదువుకున్న పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని ఉద్యోగం ఇచ్చేవరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని, సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగు నీరు అందించాలని, సీతారామ ప్రాజెక్టు కాలువ కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం అందించాలని, కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జరామారావు సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ తుమ్మోజి రామ్మూర్తి కడప మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి, మండల కమిటీ సభ్యులు సురభాక దనమ్మ, దాసరి మల్లయ్య, యనమనగండ్ల రవిబాబు,అజ్మీర శోభన్ బాబు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, కల్తి రామచంద్రయ్య, కేశ గాని ఉపేందర్, పండగ కొండయ్య,కరకపల్లి రాయమల్లు, సురభాక సర్వయ్య, అన్నారపు కృష్ణ, ఎస్కే సైదులు, మేస్త్రి సైదులు, ఈ సం సలీం,బానోత్ కిషన్, పాపి నేనే నాగేశ్వరావు, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, భూతం రామచందర్, పొట్లకాయల రమేష్, తెల్ల మల్లమ్మ, భూక్య రమేష్, జాటోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష వల్ల రైతులకు మేలు

**-ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులకు 30 సం.లు దిగుబడి**

**-ఏ.డి.ఏ విజయ్ చంద్ర**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
భూసార పరీక్షలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని వీటి ద్వారా రైతులు తమ భూమిలోని పోషకాల స్థాయి, పిహెచ్ మరియు ఇతర లక్షణాలను తెలుసుకోవచునని ఈ సమాచారం ఆధారంగా వారు ఎరువులు మరియు ఇతర వ్యవసాయ పద్ధతులను మెరుగుపరుచు కోవచ్చునని తద్వారా పంట దిగుబడి పెరుగుతుంది మరియు రైతులకు ఎక్కువ లాభాలు వస్తాయి ఏడిఏ విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం మధిర మండల పరిధిలోని మడపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు డిజిటల్ గ్రీన్ అనే ఎన్జీవో సంస్థ వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ విజయ చంద్ర మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవడం వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. మన భూమిలో ఉండే పోషకాల విలువ మరియు ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వేసుకోవాలి అనేది భూసార పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చు అని వివరించారు అలాగే ఆయిల్ పామ్ పంట వలన కలిగే ఉపయోగాలు గురించి తెలుపుతూ ఆయిల్ పామ్ పంట దీర్ఘకాలిక లాభాలను రైతులకు తెచ్చి పెడుతుంది. ఈ పంట వేసుకోవడం వల్ల 30 సంవత్సరాల వరకు దిగబడి ఇస్తుందని తెలిపారు. ఏ. ఓ సాయి దీక్షిత్ మాట్లాడు తూ భూసార పరీక్ష చేయించుకోవడం వలన ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చునని తద్వారా పెట్టుబడి తగ్గించుకోని దిగుబడి పెంచుకోవచ్చు అని తెలిపారు. డిజిటల్ గ్రీన్ యశోద మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు వచ్చేవారం నుండి మధిర మండలంలోని అన్ని గ్రామాల్లో చేయనునట్లు తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకి భూసార పరీక్షలు నిర్వహించి వెంటనే సాయిల్ హెల్త్ కార్డు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో రైతులు, మడుపల్లి ఏఈఓ అమృత మరియు డిజిటల్ గ్రీన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర శ్రీనిధి కళాశాల విద్యార్థి సుభాష్ ప్రతిభ 464/470



**మధిర సూర్య మేజర్ న్యూస్**
మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో మధిర శ్రీనిధి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి మరియు మధిర సూర్య దినపత్రిక స్టాఫ్ రిపో ర్టర్ సీతారాం తనయుడు సుంకర వెంకట్ సాయి సుభాష్ యం. పి. సి విభాగం లో 470 మార్కులుగాను 464 మార్కులు సాధం చి కాలేజీ టాపర్లలో ఒకరిగా సత్తాచాటారు. మంచి మార్కులు సాధం చి కళాశాలకు గుర్తింపు తెచ్చారు. అతనిని కళాశాల కరస్పాం డెంట్ అనిల్ కుమార్ మరియు ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు అభినందించారు.

# పేద కుటుంబానికి చేయూత



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఎన్టీఆర్ నాగరిక్ చెందిన దాసరి రోగయ్య, చుక్కమ్మ దంపతులకు ముగ్గురూ ఆడపిల్లలే తం డ్రి కూలిపనికి వెళ్తుండగా తల్లి చిత్తు కాగితాలు ఏరుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో పిల్లల ,కుటుంబ పోషణ వారికి భారంగా మారింది. ముగ్గురు పిల్లలు స్థానిక ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. వీరి ఆర్థిక పరిస్థితిని గమనించి పిల్లలు చదువుతున్న పాఠశాల ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ సోషల్ మీడియాలో ప్రస్తావించగా స్పందించిన ఎన్ ఆర్ ఐ గాదె ప్రభాకర్ రెడ్డి తక్షణ సాయంగా 5 వేల రూపాయలు పంపగా ఉపాధ్యాయుడు వెంకటేష్ వాటితో 50 కేజీల బియ్యం ,పప్పులు ,నిత్యవసర సరుకులు కొని మంగళవారం రోగయ్య కుటుంబానికి అందజేశారు. పేద కుటుంబాన్ని ఆదుకుని మానవత్వం చాటుకున్న ప్రభాకర్ రెడ్డి ని పలువురు ప్రముఖులు అభినందించారు. వీరికి సాయమందించిన ఉపాధ్యాయుడు వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం ..

## -సుదీర్ఘకాలంగా ఒకే గ్రామంలో పనిచేసిన ఉపాధ్యాయులు..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 22)మండలంలోని రంగురాళ్లబోడు గ్రామంలో గల పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు వాంకుడోత్ మంగీలాల్ ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్యాశాఖ అధికారి డి.జయరాజు గారు,స్కూల్ కాంప్లెక్స్ బాజుమల్లాయిగూడెం ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంఈఓ గారు మాట్లాడుతూ వాంకుడోత్ మంగీలాల్ రంగురాళ్లబోడు పాఠశాలలో సుమారు12 సంవత్సరాలు పని చేశారని ఈ కాలంలో పాఠశాలలో జరిగిన వివిధ రకాల కార్యక్రమాలు పిల్లల ప్రగతి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సన్మాన గ్రహీత వాంకు డోత్ మంగీలాల్ అంగన్వాడి విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు మరియు స్వీట్లు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు, ఉపాధ్యాయులు ఎ.శంకర్, ఎల్.లక్ష్మణ్, కె.బాలాజీ, ఉపాధ్యాయురాలు జి.లక్ష్మి, అచ్చమ్మ, స్వరూప, ఎమ్మార్సీ సిబ్బంది వి.మోతిలాల్, బి.విజయ్,ఎం.సురేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు ఎ.సుశీల, సునీత, విజయ మరియు గ్రామస్తులు ఎ.వెంకటేష్, అమీర్,కరీంబాబు, మునీర్, నాగుల్ మీరా, రవి తదితరులు పాల్గొన్నారు.

# నల్లపనేని సీతారాం ప్రసాద్ జ్ఞాపకార్థం

## -వాటర్ ట్యాంకర్ వితరణ




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని నారాయణపురం గ్రామ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం కీ. శే. నల్లపనేని సీతారాం ప్రసాద్ జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీదేవి, తనయుడు వంశీ, తనయురాలు సౌందర్య లు రూ. 2.25 లక్షలతో వాటర్ ట్యాంకర్ ను సోమవారం ప్రజలకు అందజేశారు. ముఖ్య అతిథిగా బోనకల్ ఎస్సై మధు బాబు పాల్గొన్నారు. నూతన వాటర్ ట్యాంకర్ ను మండల కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడినప్పుడు ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ట్యాంక్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జన్మభూమికి ప్రజల సౌకర్యార్థం నూతన ట్యాంకర్ ను వితరణగా అందించిన నల్లపనేని శ్రీదేవి కుటుంబ సభ్యులను అభినందించారు. వీరి స్ఫూర్తితో మరేందరో గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యులై సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపనేని సీతారాం ప్రసాద్ కుటుంబ సభ్యులు, నాయకులు కాకాని హనుమంతరావు, బత్తినేని తిరుపతయ్య, కూచిపూడి మురళీకృష్ణ, సాదినేని హనుమంతరావు, పొన్నం సతీష్, పోతినేని నరసింహారావు, కుంటముక్కల ప్రభాకర్ రావు, నర్సింశెట్టి నరేష్, కూచిపూడి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధ పందా మార్గమే నిజమైన పోరాటమే పందా...

**-మండల కార్యదర్శి వై ప్రకాష్**

**-కమ్యూనిస్టు యోధుడు లెనిన్ పుట్టినరోజు జయంతిని నిర్వహించి, నివాళ్ళు.. అర్పించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్ర..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఏప్రిల్ 22) మండలంలో ని వేరే పెళ్లి గ్రామంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవం అక్టోబర్ రష్యా విప్లవ రథసారథి ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి సందర్భంగా మంగళవారం సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ అతివాద మితవాద రివిజనిస్టు పందాను వ్యతిరేకించి భారతదేశంలో విప్లవం విజయవంతం కోసం ప్రజా యుద్ధ పందాయే నిజమైన మార్గమని ప్రతిఘటన సాయుధ పోరాటమే నిజమైన మార్గమని కామ్రేడ్ లెనిన్ పుట్టినరోజు సందర్భంగా 1969 ఏప్రిల్ 22న కామ్రేడ్ అమరులు సంద్ర పుల్లారెడ్డి డివి తరిమెల నాగిరెడ్డి సత్యనారాయణ సింగ్ తదితర నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవించిందని నూతన ప్రజాస్వామ్య విప్లవమే లక్ష్యంగా పెట్టుబడి దారి అర్ధవలస అర్ధ భూస్వామ్య దోపిడి వ్యవస్థను కూల్చి నూతన సమాజ నిర్మాణం కోసం భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అసమానతలు లేని నవ సమాజ నిర్మాణం కోసం నిత్య నిర్భంధాలను ఎదు ర్కొని దాదాపు 15 వేల మంది వీరులు వీర వనితలు అమరులయ్యారని ఈ నేపథ్యంలో అనేక రాజీలేని పోరాటాలు నిర్వహించి దున్నేవానికి భూమి కావాలని దాదాపు 10 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి పట్టా హక్కులు సాధించి ఆదివాసి గిరిజన గిరిజనేతర పేద ప్రజలకు జీవన మార్గం చూయించటం జరిగిందని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వన్ ఎఫ్ సెవెంటీ పీసా 2006 అటవీ హక్కుల చట్టం వివిధ రకాల హక్కులను చట్టాలను నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ దేశంలో ఉన్న భూములను పరిశ్రమలను ఆద్దాని అంబానీ బహుళ జాతి కంపెనీలకు తాకట్టు పెట్టినారని ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించి పోరాటాలలో ముందుండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి అలం చంద్రయ్య గురవయ్య బైరి మల్ల లక్ష్మయ్య సమ్మయ్య కోటమ్మ సుగుణ మంగమ్మ నాగేశ్వరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి-కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుంది..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు**
**-రఘునాధపాలెం రైతు వేదికలో భూ భారతి**
**- కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతు వేదికలో రఘునాధపాలెం మండలానికి సంబంధించి భూ భారతి –కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం



చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసు కోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభు త్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డు ను మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసు కోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు. ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టం







గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కలెక్టర్ గా నేను రైతుల పక్షం.. అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు**
**-మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దులి**
**-రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలిలి**
**-ముదిగొండ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):/ముదిగొండ ఏప్రిల్- 22:**
కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు. మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సరే రైతుల పంటల కొనుగోలు కాలయాపనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, లోడ్లు ఎత్తటం లేదని, తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని ఇవి దొడ్డు రకం బియ్యం అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట వేశామని ఇప్పుడు ఇలా అనటం ఏమిటని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగొలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మిల్లర్లు సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు. సన్న వడ్ల క్రింద ధాన్యాన్ని పరిగణించకపోతే తమకు బోనస్ రాదని రైతులు తెలపగా, అన్ని విషయాలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని





తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, మండల వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ వహీద, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలలో శ్రీ నలంద కొత్తగూడెం విద్యార్థుల విజయ కేతనం


T Mythri
H.T: 25544102525


B Vineela
H.T: 2544102162


B Khushitha
H.T: 2544102116




G Ranga Lahari
H.T: 2544100801


K Suman
H.T: 2544101457


T Pravallika
H.T: 2544100793


P Pavan Shankar
H.T: 2544101652


Utkarsh
H.T: 2544102194


I Nagaraju
H.T: 2544101900


Bhavana Sri Laxmi
H.T: 2544202514


M Sri Vatsala
H,T: 2544200685


T Jhansi
H.T: 2544200079


Likki Vishruth
H.T: 2544200837


Godugu Greeshma
H.T: 2544200591


R Prasanna Laxmi
H.T: 2544200216


Bhukya Sneha
H.T: 2544200526


Shaik Rubeena
H.T: 2544200582

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ ఇంటర్ ఫలితాలలో శ్రీ నలంద కొత్తగూడెం విద్యార్థుల విజయ కేతనం ఎగరవేసింది.మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో స్టేట్ టాప్ మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాప్ గా శ్రీ నలంద జూనియర్ కాలేజీ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల చైర్మన్ ఎమ్.వి చౌదరి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎమ్.పి.సి, బైపిసి, ఎమ్.ఇ.సి, సి.ఇ.సి విభాగాలలో రాష్ట్ర స్థాయి టాప్ మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. సంవత్సరం మొత్తం కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే చదివే విద్యార్థులతో పోటీ పడుతూ జె.ఇ.ఇ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఎమ్సెట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతూ ఈ స్థాయి మార్కులు సాధించడం శ్రీ నలంద అకడమిక్ ప్రోగ్రామ్స్ విశిష్టతగా పేర్కొన్నారు.జూనియర్ ఎమ్.పి.సి విభాగంలో టి. ప్రవళిక (2544100793) 470 మార్కులకు గాను 467 మార్కులు, పి. పవన్ శంకర్ (2544101652) 470 మార్కులకు గాను 466 మార్కులు, ఉత్కర్ష్ (2544102194) 466, ఇస్లావత్ నాగరాజు (2544101900) 466, డి యశశ్విని (2544100540) 465, పి. సాయి మధుమిత (2544102511) 465, మరియు 460 మార్కులకు పైగా 28 మంది విద్యార్థులు సాధించారు.జూనియర్ బై.పి.సి విభాగం లో తన్నీరు మైత్రి (2544102525) 440 మార్కులకు గాను 436 , బి వినీల (2544102162) 435 మార్కులు, వి చేతన లక్ష్మి (2544100365) 434 మార్కులు, ఎమ్ సహస్ర (2544101387) 434 మార్కులు మరియు 425 మార్కుల పైన సాధించిన 9 మంది విద్యార్థులు.జూనియర్ ఎమ్.ఇ.సి విభాగంలో గ్రంధి రంగా లహరి (2544100801)) 500 మార్కులకు గాను 487 మార్కులు మరియు కొమ్మి సుమన్ (2544101457) 465 మార్కులు, భూమిక మక్కడ్ (2544100636) 450 మార్కులు మరియు జూనియర్ సి.ఇ.సి విభాగం నందు భూక్యా ఖుషిత (2544102116) 500 మార్కులకు గాను 485 మరియు చల్లా వాసవి (2544102346) 441 మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాప్ గా నిలిచారు.సీనియర్ ఎమ్.పి.సి విభాగం నందు లిక్కి విశ్రుత్ (2544200837) 1000 మార్కులకు గాను 994 మార్కులు, గొడుగు గ్రీష్మ (2544200591) 993 మార్కులు, ఆర్ ప్రసన్న లక్ష్మి (2544200216) 991మార్కులు, భూక్యా స్నేహ (2544200526) 991మార్కులు, షేక్ రుబీనా (2544200582) 990 మార్కులతో స్టేట్ టాప్ తో పాటు 980 మార్కుల పైన 14 మంది విద్యార్థులు ఘన విజయం సాధించారు.సీనియర్ బై.పి.సి విభాగం లో టి ఝాన్సీ (2544200079) 1000 మార్కులకు గాను 993 మార్కులు, భావన శ్రీ లక్ష్మి (2544202514) 991 మార్కులు, ఎం శ్రీ వత్సల (2544200685) 991వూార్కులు, ఎండీ మహినూరు (2544202517) 987 మార్కులు, బి ఉష శ్రీ (2544200713) 987 మార్కులు, ఎం జోగేందర్ (2544202591) 987 మార్కులు, ఎన్ భార్గవి (2544200559) 985 మార్కులతో పాటు 980 మార్కుల పైన 12 మంది విద్యార్థులు ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ ఎమ్.వి చౌదరి సి.ఇ.ఒ ఎమ్ చైతన్య కృష్ణ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి మల్లికార్జునరావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ


ఆర్ భువన కృతి
(ఎంపీసీ 468)


భూక్య పవిత్ర
(ఎంపీసీ 468)


ఎన్ కరుణ శ్రీ
(బైపీసీ 437)


జి ప్రహర్ష
(బైపీసీ 437)


అయేషా ముహమ్మదీ
(బైపీసీ 436)


కే హాసిని
(ఎంపీసీ 994)


బి జ్యోత్స్న
(బైపీసీ 994)

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ఇంటర్ ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. మంగళవారం ప్రకటించిన జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు ఆర్ భువన కృతి 468, బి పవిత్ర 468, ఎన్ చందన 467, బి అనన్య 465, కే పూజస్వి 465, ఎండీ ఆలియా నజ్రిన్ – 465, కే . ఆర్య– 465, ఎం . పరీష్ చౌదరి– 465, పి అఖిల్– 465, ఎం లక్ష్మీ సాయి వర్ధన్ – 465 మార్కులు సాధించారు. అదేవిధంగా బైపీసీ గ్రూపులో 440 మార్కులకు గాను జి ప్రశస్థ 437, ఎన్. కరుణశ్రీ– 437, ఎండీ ఆయేషా – 436, ఎండీ జునేరా తమీన్ – 435, ఎస్ కే . తౌఫిక్ – 434, %దీ%. హేమశ్రీ – 434, రాగిణి పాశ్వాన్ – 433, బి సాయి కీర్తన – 432, ఎం రునే 432, డి భవిత 431, ఎస్ కే అలిఫా 431, జి స్పందన – 430, టి పూజ – 430 మార్కులు సాధించారు.అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను కే . హాసిని – 994, ఏ . ప్రిమాంబిక – 993,సాయి సంజన 993, వై స్ఫూర్తి 993, బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను బి జ్యోత్స్న – 994 మార్కులు సాధించారు.ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించడమే కాకుండా ఇటీవల ప్రకటించిన జేఈఈ –మైన్స్ – 2025 ఫలితాలలో ఏ శ్రీను జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించాడు.విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన అధ్యాపక బృందానికి యాజమాన్యం కృతజ్ఞతలు తెలియచేసారు.రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీశ్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, డీన్ జి రామారావు, ఏఓ వై వెంకట రమణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందనలు తెలియచేస్తూ, మున్ముందు మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ, ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ముగిసిన తుది అంకం

### గెజిట్ జారీ చేసిన రాష్ట్ర గవర్నర్

### హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు

### ఎమ్మెల్యే కూనంనేనికి అభినందనల వెల్లువ



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి తుది అంకానికి చేరింది. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మానం చేసిన చేసింది. ఈ తీర్మానంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీచేశారు. గెజిట్ జారీతో దాదాపు కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లే, త్వరలో ప్రభుత్వం నుంచి జివో జారీ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై గెజిట్ జారీ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డికి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్కు, ఇతర అధికారులకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుకు యెనలేని కృషి చేసిన కూనంనేని సాంబశివరావు కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

# సీఐటియు నేత పోతర్ల ప్రసాద్ మృతి

## –కార్మిక పోరాటాలలో చురుకైన పాత్ర పోషించిన ప్రసాద్...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 22)ఖమ్మం మున్సిపాల్టి వర్కర్స్ యునియన్ (సీఐటీయు) పోతర్ల ప్రసాద్(38) సోమవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనతుదిశ్వాస విడిచారు. ఖమ్మం మున్సిఫల్ కార్పొరేషన్‌లో కార్మికుడిగా పని చేస్తూ ఖమ్మం టూటౌన్‌శాఖ సభ్యుడైన పోతర్ల ప్రసాద్ మృతదేహానికి మంగళవారం కారేపల్లి మండలం మాణిక్యారంలో అంత్యక్రియలు జరిగాయి. ప్రసాద్ మృతదేహాన్ని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావులు పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ప్రసాద్‌కు భార్య యాకమ్మ, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. తల్లిదండ్రులు పోతర్ల సూరమ్మ, రాములు పార్టీ కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తలు. అన్న పోతర్ల నాగేశ్వరరావు మాణిక్యారం శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారన్నారు. సందర్భంగా జరిగిన సంతాప సభలో నాయకులు మాట్లాడుతూ... ప్రసాద్ కుటుంబం అంతా సీపీఐ(ఎం) సభ్యుల ుగా కొనసాగుతూ చురుకైన పాత్ర పోషిసు_న్నారన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ కార్మికుడిగా వెళ్లిని పోతర్ల ప్రసాద్ ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ఇచ్చే ప్రతి పిలుపులో భాగస్వాముగా ముం దుండేవాడ న్నారు. అనంతరం ప్రసాద్ అంత్య క్రియలు ప్రజలు భారీగా





తరలి వచ్చారు. నివాళ్లు అర్పించిన వారిలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర,నాయకులు కరపటి సీతారాములు, కొండబోయిన ఉమావతి, మాజీ సర్పంచ్ భూక్య రంగారావు, వివిధ పార్టీల నాయకులు మేకల వీరన్న, కొర్లపాటి కలష్ణమూర్తి,ధరావత్ వికాస్, చాగంటి వెంకటేశ్వర్లు,భూక్యచాంది, జ్యోతి, సైదా,లింగయ్య, కోటేశ్వరరావు, ఐలయ్య, గోపాలు, రామకఅష్ణ, మల్లయ్య,వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే ఇంగ్లీష్ తప్పని సరి-డాక్టర్ మట్టా

## – ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి లో టెక్నో వోకేషనల్ జూనియర్ కళాశాలలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ 45 రోజుల కోర్సును రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో ఇంగ్లీష్ అనేది చాలా ప్రాముఖ్యమైనది, దీని ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా స్థిరపడటానికి, ఇంగ్లీష్ అనేది చదువులకు పునాది లాంటిది సత్తుపల్లి నియోజకవర్గ లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులను ఈ చక్కని అవకాశాన్ని ఉప యోగించుకొని సెలవుల్లో ఎండల్లో తిరగ కుండా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగిం చుకొని ముందుకు సాగాలని కోరుతున్నారు. ఈ యొక్క ఉచిత కోచింగ్ చూసుకుంటున్న జొన్నలగడ్డ రాజు మరియు వారి బృందానికి అభినం దనలు తెలియజేస్తూ విద్యార్థులు ఎక్కడ కూడా రాజీ పడకుండా సెలవులో ఇంగ్లీష్ పై వాళ్ళు పట్టు వచ్చేలా చేయాలని తెలియజేశారు.. ఈ సందర్భంగా జొన్నగట్ల రాజు మాట్లాడుతూ 16 సంవత్సరాల ఇంగ్లీష్ పై అనుభవం ఉన్న అధ్యాపకులచే సత్తుపల్లిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సీనియర్ నాయకులు చల్లగుల నరసరావు , సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు , దొడ్డ శీను , కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి, విజినరీ డైరెక్టర్ ఖమ్మంపాటి రామకృష్ణ, విజినరీ పాల్ సెట్ డైరెక్టర్ జె ఎస్ వి ప్రసాద్, అధ్యాపకులు ఏం డి రేష్మ, రజిత, గోపాలరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పొలం పనులకు వెళ్లి వడ దెబ్బకు మహిళ మృతి...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 22) మండలంలోని బాజ్జుమల్లయ్యగూడెంలో చేను పనులకు వెళ్ళిన మహిళ వడ దెబ్బ తగిలి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం బాజుమల్లా యిగూడెంలో మం గళవారం చోటుచేసుకుంది. బాజుమల్లాయిగూ డెంకు చెందిన అర్వపల్లి దేవేంద్ర(48) కూలీ పను లకు వెళ్తుంది. ఈక్రమంలో సోమవారం పనులు వెళ్ళి వచ్చిన దేవేంద్రకు వడ దెబ్బతగిలి వాంతులు అయ్యాయి. ఇంటి వద్దనే వైద్య చేయించుకుంటున్న అమెకు పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి భర్త శ్రీను, ఇద్దరు కుమార్తులు ఉన్నారు. చిన్న కూతురు వివాహం మే 9న జరగనుండగా తల్లి దేవేంద్ర మృతి చెందటంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు కలిచివేసింది. దేవేంద్ర మృతితో గ్రామంలో విషాదచ్ఛాయలు నెలకొన్నాయి.

# సువార్తతో శుభాశీస్సులు

## – నేటి నుండి సువార్త ఉజ్జీవ మహాసభలు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



సకలజనుల క్షేమం,అభివృద్ధి,ఆరోగ్యం అందించేందుకు యేసుక్రీస్తు శిలువ యాగం భరించారని, బైబిల్ లోని సువార్తను ప్రతి ఒక్కరి మనసుకు చేరేలా నేడు రేపు కుర్నవల్లి గ్రామంలోని మహా ఘనుడు ప్రార్థన మందిర ఆవరణంలో మహాగణుడు అపోస్తులిక్ మినిస్ట్రీస్ ద్వారా యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలను జీసస్ పాస్టర్ ఫెలోషిప్ మరియు యూనిటీ పాస్టర్ సహకారంతో నిర్వహిస్తున్నామని ఆ సంఘ కన్వీనర్ పాస్టర్ కే కృపానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్నవల్లి గ్రామంలోని ఐటిబి బ్యాంక్ ఎదురుగా ఉన్న మహాగనుడు ప్రార్థన మందిరావరణంలో నేడు, రేపు జరిగే సువార్త ఉజ్జీవ మహాసభలకు మార్కాపురం ప్రాంతం నుండి హల్లెలూయ మినిస్ట్రీస్ చెందిన అపో:మంచ ఏలియా, కంచికచర్ల ప్రాంతం నుండి హార్మోన్ మినిస్ట్రీస్ ద్వారా బ్రదర్ విజయ్ కుమార్లు ప్రత్యేక ఉపదేశకులుగా వచ్చి సువార్తను ప్రకటిస్తారని ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల మండలాల నుంచి కూడా ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ అలంకారంతోనే ప్రతి ఒక్కరు పరలోక రాజ్యంలోకి ప్రవేశించాలని ఆయన కోరారు. లోక రక్షకుడైన యేసు మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ మంత్రులను విమర్శించే స్థాయి మీది కాదు

**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య**

**-పదేళ్ల మోసపూరిత హామీలతో అధికారం చలాయించి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి అనేక కుంభకోణాల్లో ఉండి ఈనాడు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు**

**-నగర మేయర్ పునుకొల్లు నీరజ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం జిల్లా పర్యటనలో కాంగ్రెస్ పార్టీ,అభివృద్ధి పై చేసిన విమర్శ పై కాంగ్రెస్ పార్టీ నియర్ పునుకొల్లు నీరజ మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్రిక పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఖమ్మం వచ్చిన సందర్భం ఖమ్మం అభివృద్ధి పై ఖమ్మం మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే విరమించుకోవాలని లేని పక్షాన మీపై మహిళా కాంగ్రెస్ దీటుగా స్పందిస్తుందని తెలిపారు . ఖమ్మం జిల్లాలో అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీని మీ పదేళ్ల అధికారంలో ఉండి ఏ ఒక్క పని ఏ ఒక్క హామీని నెరవేర్చని మీరు ఈరోజు తైతక్క మాటలు మాట్లాడుతూ కాలం ఎల్లపుచ్చుకుంటున్నారు మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు మీ మాజీ మంత్రులు మీ మాజీ ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని మీరు పదేళ్ళ రాజభోగాలు అనుభవించి నేడు రాష్ట్రాన్ని అభాసు పాలు చేసి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దేవాలయం మల్ల ఖమ్మం వచ్చి కలబొల్లి మాటలు చెప్పి ప్రజలను మాయపుచ్చాలనుకుంటే చూస్తూ ఊరుకోమని మీకు ఆల్రెడీ బుద్ధి చెప్పామని ఇలాంటి వ్యవహారాలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షురాలు సుగుణ 24వ డివిజన్ అధ్యక్షురాలు భార్గవి 39వ డివిజన్ అధ్యక్షురాలు చంద్రిక మహిళా కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణవేణి, గుంటి భవాని, బలుసు లక్ష్మి, నసీమా, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.....

# ఖమ్మం నగరంలో జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 24, 26, 37 డివిజన్ల లో ఆయా డివిజన్ నుండి చేపట్టిన జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు పువ్వాళ్లా దుర్గాప్రసాద్ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉపమేయర్ ఫాతిమా జోహార, కమర్తపు మురళి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చర్చి కాంపౌండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. భారత దేశం నేడు విపత్కర పరిస్తితులు ఎదుర్కొంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నది. అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవలసిన ఆవశ్యకత మనందరి బాధ్యతగా భావించాలని అన్నారు. రాష్ట్రంలో 15 నెల లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారా యణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమం తరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శేఖర్, కార్పొరేటర్లు పాకాలపాటి విజయనిర్మల శేషగిరి, గజ్జల లక్ష్మి వెంకన్న, కొత్తపల్లి నీరజ, లాకవత్ సైదులు, రాపర్తి శరత్ కుమార్(50 డివిజన్), పల్లెబోయిన చంద్రం, మందడపు మనోహర్ రావు, చామకూరి వెంకటనారాయణ, మదూరి ప్రసాద్, ప్రసన్న, మలీదు వెంకటేశ్వర్లు,





దొడ్డ నగేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సౌజన్య, వన్ టౌన్ ఇన్చార్జ్ ఎస్ కే ఖాదర్ బాబా, గౌస్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, పార్టీ జిల్లా నాయకులు మూడు డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు కన్న పదవి కాపాడుకోవటానికే తపన

### -సింగరేణి మండలం నుండి బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు కదలి రండీ..మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 22)ప్రజా సమస్యల పరిష్కారం కన్న తమ పదవులు కాపాడుకోవటానికి ప్రభుత్వ పెద్దలు తపన పడుతున్నారని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ విమర్శించారు. ఈ నెల27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ 25వ అవిర్భావ బహిరంగసభకు జయప్రదానికి కారేపల్లిలో సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలలో తీవ్ర అసంతృప్తి మొదల్కొందన్నారు. 10 ఏండ్లు సుఖశాంతులలో ఉన్న ప్రజలను కాంగ్రెస్ పాలనలో కష్టాల పాలవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవులను కాపాడుకునేందుకే సమయం మొత్తం వఅథా చేస్తున్నారని. బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల పార్టీ అని అలాంటి పార్టీకి ఆవిర్భావ సభను పండగ ల



చేసుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణి మండలం నుండి 2వేల మంది హాజరు సన్నాహం చేస్తున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేంధర్, వాంకుడోత్ జగన్,నాయకులు జడల వెంకటేశ్వర్లు, హన్మకొండ రమేష్,బుడిగ ప్రభాకర్, అజ్మీర నాగేశ్వరరావు, ధర్మసోత్ శంకర్,జర్పల హచ్చు,బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మధు విద్యాలయం 48 వ వార్షికోత్సవ వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

మధు విద్యాలయం స్థాపించి 48 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మధు విద్యాసంస్థలలో ఈరోజు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాలకు పైగా ఎన్నో ఒడి దుడుకులు ఎదురైనప్పటికీ తట్టుకొని ఈ విద్యాసంస్థను నేటి కాలానికి అనుగుణంగా నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మధు విద్యాసంస్థల సెక్రటరీ శ్రీ మల్లెంపాటి వీరభద్రరావు గారు మాట్లాడుతూ పిల్లలలో శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత, దేశభక్తి, మానవతా విలువలను పెంపొందించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పాఠశాల నేటికీ అదే లక్ష్యాలతో పనిచేస్తుంది. గ్రామీణ ప్రాంతమైన, అనేక సార్లు రాష్ట్రస్థాయి ఫలితాలను సాధిస్తున్నాము అని కొనియాడారు.

మధు విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ మల్లెంపాటి రంజిత్ గారు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలతో, కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా అందుబాటులో ఉన్న ఫీజులతో నిర్వహిస్తున్నామనారు. పూర్వ విద్యార్థిని డాక్టర్ జెన్నీ కొమ్మినినీ జూమ్ మీట్ ఆన్‌లైన్ ద్వారా పాఠశాల మరియు




విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు ఆమె సౌదీ అరేబియాలో నివసిస్తుంది మరియు లీడ్ సీనియర్ మేనేజర్ అనురాజ్ నేటి విద్యలో సాంకేతికత ఎలా ఉపయోగించబడిందో వివరించారు తదానంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే బహుమతి ప్రధానోత్సవం చేయటం జరిగింది ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు మల్లంపాటి ప్రసాద్ రావు గారు, జాయింట్ సెక్రెటరీ మల్లెంపాటి రామారావు, ట్రెజరరీ నర్మద. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ రాంబాబు , సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ డివిఆర్ చారి , స్టేట్ బోర్డు ప్రధానోపాధ్యాయులు ఎస్ రాజేంద్ర ప్రసాద్ , సీబిఎస్ఈ ఇన్‌చార్జ్ – లీడ్ కోఆర్డినేటర్ మాదాను ఆల్విన్ బాబు మరియు ప్రైమరీ ఇంచార్జ కాటేపల్లి సౌజన్య , మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య...

### – ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో వీరస్వామి
### – జుజ్జులరావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం
### – విద్యార్థుల ఫొటోతో క్యాలెండర్ ఆవిష్కరణ...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**



: మండలంలోని జుజ్జుల రావుపేట గ్రామంలో పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఫోటోతో క్యాలెండర్ మండల ఎంఈఓ వీరస్వామి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి చే ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ...గవర్నమెంట్ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని, దీనిని ప్రతి తల్లిదండ్రులు గమనించి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాట్లాడారు. తదనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్ సుభద్ర, గ్రామ సెక్రెటరీ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు యాకయ్య, సునీత, వీరబాబు, పద్మ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆర్జేసి విద్యార్థులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఇంటర్మీడియట్ బోర్డు మంగళ వారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి విద్యార్థులు వారి ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఇందులో బైపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎస్. భానుమతి 429/440 మార్కులు, బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె. రాకేష్ 968/1000 మార్కులు సాధించారు. అదేవిధంగా సిఈసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. కార్తీక్ 938/1000, ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎం. సతీష్ కుమార్ 943/1000మార్కులు సాధించారు. కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమం ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



TGEJAC ఆధ్వర్యంలో ఏప్రిల్ 25న జరిగే బైక్ ర్యాలీ పర్మిషన్ కోసం ఖమ్మం ఏసిపి రమణమూర్తికి వినతి పత్రం అందజేసిన టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక.....

-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి

-భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

-ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు

-ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్. పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని






అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి అన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ భారతి– కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఇప్పటివరకు 6 మండలాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికయిన నేలకొండపల్లి మండలంలో 32 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, 1079 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో మేజర్ గా సాదా బైనామాల దరఖాస్తులు 508 ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 10 నుండి 15 శాతం మిస్ మ్యాచ్ సర్వే నెంబర్లు ఉన్నట్లు, సర్వే చేపడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-సదరం క్యాంపు ల నిర్వహణ చేపట్టాలి**

**-వితంతు పెన్షన్ల పై చర్యలు వెంటనే చేపట్టాలి**

**-ఇందిర మహిళా డెయిరీపై, సదరం క్యాంపులు, వితంతు పెన్షన్ల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపు ల నిర్వహణ, వితంతు పెన్షనులపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాల దిగుబడి ఎక్కువగా ఇచ్చే గేదెలను ఎంపికచేయాలన్నారు. యూనిట్లను అధికారులు తనిఖీలు చేస్తూండాలన్నారు. వెటర్నరీ డాక్టర్ సేవలు ఇందిరమ్మ డెయిరీ కి అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పశుగ్రాసం కు చర్యలు చేపట్టాలన్నారు. యూనిట్లు ఒక్కటి డైవర్ట్ కాకుండా పటిష్ట తీసుకోవాలన్నారు. మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.కంటెయినర్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. దివ్యా%శీ%గుల ధ్రువీకరణ నిమిత్తం చేపట్టే సదరం క్యాంపులు రెగ్యులర్ గా చేపట్టాలన్నారు. సదరం క్యాంపుల వద్ద సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. వితంతు పెన్షన్ల విషయమై దరఖాస్తు అందగానే చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం...

**-జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**
**-భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం**
**-ముదిగొండ మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):/ముదిగొండ, ఏప్రిల్- 22**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారిణి, ముదిగొండ మండల కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్లో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు .అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్డీసి, నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ





ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చరితను పరామర్శించిన డి సి హెచ్ యస్ కెసగాని రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :-**

ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వైరా మండలం ఖనాపురం గ్రామానికి చెందిన బాలిక మడుపల్లి చరితను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి కేసగాని రాజశేఖర్ గౌడ్ మంగళవారం పరామర్శించారు.ప్రాణాపాయ స్థితిలో తమ బాలిక పరిస్థితిని అర్థం చేసుకొని సకాలంలో స్పందించి తమ కుమార్తెను ప్రాణాపాయం నుండి కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కి,డా.రాజశేఖర్ గౌడ్ కు బాలిక తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈడా వెంకట్రావు,కెసగాని నరసింహరావు,కుక్కల నాగేశ్వరరావు గౌడ్,నరేష్ తదితరులున్నారు.



# బంక్లలో కనీస సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తప్పవు

**-జిల్లా డీఎస్వో చందన్కుమార్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పెట్రోల్ బంక్లలో కనీస సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తప్పవని జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్కుమార్ హెచ్చరించారు.మండలం లోని తిరుమలాపురం గ్రామం వద్ద ఉన్న పెట్రోల్ బంక్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. యాజమాన్యం కు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా లోని పెట్రోల్ బంక్ లలో వినియోగదారులకు ఇవ్వాల్సిన సౌకర్యాల ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు.బంక్లపై వచ్చే ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.వినియోగదారులు ఫిర్యాదుల ను బాక్సులో వేయవచ్చునని అన్నారు.ఏదైనా సమస్య, ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు.ప్రతీ విషయం నోటీస్ బోర్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అక్కడి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లై రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీ నాయకులను అంబేద్కర్ ప్రజా చైతన్య బాట కార్యక్రమం కు ఆహ్వానించిన లింగాల రవి

**ఖమ్మం. టౌన్ సూర్య న్యూస్**







29న ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ముగింపు ఉత్సవాలు మరియు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అంబేద్కర్ ప్రజా చైతన్య బాట కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గార్లను ను బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ కలిసి ఆహ్వానించారులి

# ఈ నెల 27న తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు...

**-జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా పత్రాల లీకేజీ వదంతులు నమ్మవద్దని, వదంతులు దృష్టికి వస్తే వెంటనే, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కి తెలియజేయాలని తెలిపారు. పరీక్షా హాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇసుక రీచుల్లో ఆదివాసీలకు ఉపాధి కల్పించాలి

**ఆదివాసి హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు,**



**చర్ల, సూర్య (మేజర్‌న్యూస్)** గిరిజన సొసైటీలకు మంజూరైన ఇసుక ర్యాంపుల్లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పీసా చట్టం నిబంధనలు అమలవడం లేదని, ఇందుకు పాలకులు, అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. గిరిజన సొసైటీల పేరిట మంజూరైన ఇసుక ర్యాంపుల్లో అధికార పార్టీ నాయకుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. ఇసుక రీచ్ లో జరిగే అవకతవకల గురించి భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీసా చట్టాన్ని అతిక్రమించి స్థానిక అధికారులతో లాలూచీపడి గ్రామసభలు నిర్వహించకుండానే నిర్వహించినట్లుగా కాగితాలలో చూపించి అడ్డదారిన ఇసుక రాంపులకు అనుమతి తెచ్చుకున్నదే కాకుండా గోప్యంగా మొదలు పెడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయమై భద్రాచలం ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలని లేనియెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ఆదివాసీ సమాజం సిద్ధంగా ఉందన్నారు. ఎమ్మెల్యేకు ఆదివాసి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే భద్రాచలం కేంద్రంగా ఇసుక రేంజింగ్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారని జరుగుతున్న ప్రచారానికి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇసుక ర్యాంపుల గుట్టు విప్పి ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించకపోతే ఈనెల 23న చర్లకు వచ్చే ఎమ్మెల్యేను, జిల్లా అధికారులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో లెనిన్ 155 జయంతి



**ఇల్లందు టౌన్, సూర్య మేజర్ న్యూస్)–** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు మండలంలోని కొమరారం, పోచారం, పోలారం ,అమర్ సింగ్ తండా, ఎల్లన్న నగర్, లక్ష్మీనారాయణ తండా, విక్రమ్ నగర్ ,మాణిక్యారం, ముత్తారపు కట్ట, మసివాగ్ సెంటర్ ,మసివాగు తండా, వీరాపురం గ్రామలలో జెండా లు ఎగరవేసి లెనిన్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజుం మాస్ లైన్ డివిజన్ నాయకులుఅజ్మీరా బిచ్చా, శ్రీరామ్, కోటయ్య ,బుర్ర రాఘవులు, నునావత్ తులుష్య, రామ్మూర్తి ,ఆవుల కిరణ్, సావిత్రిఅక్క ,భానోతు లస్కర్‌లు మాట్లాడుతూ రష్యా దేశంలో పుట్టిన లెనిన్ తమ దేశంలోని ప్రజలను పీడిస్తున్న జారు చక్రవర్తికి వ్యతిరేకంగా రష్యన్ కమ్యూనిస్టు పార్టీని స్థాపించి 1917 అక్టోబర్ నెలలో విప్లవాన్ని తీసుకొచ్చాడని తెలిపారు. నాడు దేశాన్ని పట్టిపీడిస్తున్న పెట్టుబడి దారి ఆర్థిక దోపిడీ బంధాలను తె%శీ%చి రష్యాకు స్వేచ్ఛను తీసుకొచ్చాడని, నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొని ఎక్కువ కాలం విదేశాలలోనే తల దాచుకుంటూ రష్యాలో కమ్యూనిస్టు పార్టీ విప్లవ ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు .మానవ జాతి చరిత్రలో మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని ఆచరణ ద్వారా సుసాధ్యం చేసిన గొప్ప ప్రపంచ మేధావి లెనిన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ నాయకులు, కొమరం గ్రామ కమిటీ నాయకులు, పివైఎల్,పి ఓ డబ్ల్యు కమిటీ నాయకురాలు కోరం ముత్తక్క, జాన్ బాబు, మహేష్, రాంజీ, వినోద్, పల్లె రాములు, కుంజ కృష్ణ, కంపాటి కృష్ణయ్య, అజ్మీరా సక్రం, మంగు, మూడు శ్రీను, ఇర్ఫా నాగేష్, చిర్రా సురేష్, భయ్యా వెంకన్న, పంతులు, సమ్మెట యమున, కాంపాటి జగ్గులు, బాదావత్ రిక్కీ, లక్ష్మణ్, ఆక్య, చందావత్ బాలు ప్రభాకర్ కోటూ ధర్మయ్య బుచ్చి రాములు చంద్రక్క కల్తి వెంకన్న చాట్ల వెంకన్న మొడెం రాంబాబు జూకంటి గాంధీ వజ వీరభద్రం శ్రీరామ్ వీరన్న తేలే లక్ష్మయ్య బండి నారాయణ సంపత్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# గట్టుమల్ల గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గట్టుమల్ల గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి మంగళవారం సందర్శించారు. అనంతరం, మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శుల తో సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో భాగంగా పారిశుధ్య నిర్వహణ,అవెన్యూ ప్లాంటేషన్ సక్రమంగా నిర్వహించడం, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించాలని,హ్యాండ్ బోర్ లు రిపేర్ చేయించాలని,నీళ్ల సమస్య రాకుండా చూసుకోవాలనిఎంజైరెగ్స్ లేబర్ పెంచాలని, వేజ్ రేట్ పెంచాలని కార్యదర్శులకు తగు సూచనలు చేసారు.

# రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా రూపొందించాలి




**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితాలో అందించాలని ఆదేశించారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్, ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదిక కలిగిన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఓకే గ్రామంలో ఒక యూనిట్కు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సంబంధిత యూనిట్ల స్థాపనకు ప్రజలకు అవగాహన కల్పించాలని, చేపల పెంపకం యూనిట్లను ఈ పథకం ద్వారా స్థాపించడం ద్వారా వారి ఆర్థిక పురోగతి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పాడి పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. యువ వికాసం అమలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** క్రమశిక్షణతో కూడిన విద్య జీవితంలో ఉన్నత స్థాయికి చేరుస్తుందని చర్ల మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకట రమణ అన్నారు. చర్ల మండలం దోసిళ్ళపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి పివి రమణ విద్యార్థులు నుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారని, ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్ధలకు చదువుతో పాటుగా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణనిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేస్తున్నామని విద్యార్థులకు సబ్జెక్టులతో పాటు ఎక్స్ట్రాకరిక్యులర్ విషయాలను కూడా నేర్పుతున్నట్లు తెలిపారు. అనంతరం వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాశాఖాధికారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు నృత్యం చేసిన అమ్మపాడే జోలపాట,ఓ మై డియర్ ఫ్రెండ్స్,అద్దాల మేడలున్నాయే పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కణితి బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ రాజు, చక్రవర్తి, అశోకు, ప్రవీణ్, స్రవంతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు లెనిన్ స్ఫూర్తితో కార్మిక,ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాం





**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు రష్యా విప్లవ సాధకుడు లెనిన్ స్ఫూర్తితో కార్మిక,ప్రజా ఉద్యమాలను నిర్మించెందుకు కార్మిక వర్గం, ప్రజలు ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ పిలుపునిచ్చారు. లెనిన్ 155 వ జయంతి సందర్భంగా మంగళవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అద్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రష్యాలో జార్ ప్రభుత్వాన్ని కూల్చి, కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. ఆయన నిరంతరం రష్యాలో విప్లవ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించాడని, లెనిన్ ఎన్నో గొప్ప రచనలను చేశాడని, లెనిన్ 1916 లో రచించిన సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ పుస్తకం ఎంతో విలువైనదని, నేటి కాలంలో లెనిన్ రచించిన రచనలు ఆయన అనుసరించిన మార్గము భారత దేశంలో కార్మిక వర్గం తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. భారతదేశంలో విప్లవ విజయవంతం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ లెనిన్ బాటలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లడి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, పార్టీ పట్టణ నాయకులు, పిల్లి మల్లేష్, కే వీరన్న, ఎస్ డి రంజాన్, కొత్తపల్లి రఘు, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, బొల్లి రవి మహేష్ ఉమా, కుమార్, నరేష్, వీరస్వామి దుర్గారావు, వెంకట బాయ్, మధు, బండారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు

### సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా

### కార్మిక వర్గానికి సంక్షేమ చర్యలు విస్తృతపరచాలి

### సెంట్రల్ వర్క్ షాప్ జనరల్ మేనేజర్‌కు వినతి అందజేత

**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్‌న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థఅయిన సింగరేణి అభివృద్ధితోపాటు కార్మిక వర్గానికి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని లక్ష్యంతో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ యూనియన్ కార్పొరేట్ సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్ పేర్కొన్నారు ఈ మేరకు మంగళవారం కార్పొరేట్ ఏరియాలోని జనరల్ మేనేజర్ దామోదర్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి పిలుపుమేరకు దశల వారి పోరాటా లు నిర్వహిస్తున్నమన్నారు. భాగంగా ఈరోజు సెంట్రల్ వర్క్ షాప్ కార్పొరేట్ జనరల్ మేనేజర్దామోదర్ కు వినతిపత్రం అందించామన్నారు. అంతేగాకసింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల



ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరిచి కార్మిక వర్గానికి మెల్ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగేసింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సెంట్రల్ ఉపాధ్యక్షులు కూసాన వీరభద్రం, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు నాగేంద్ర ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ సభ్యుడు విజయ్ వర్మ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అమరేందర్, శైలేష్ కిరణ్, సందీప్, వినోద్, తాజుద్దీన్, ప్రశాంత్, భీమరావు, రాకేష్, సాయి కిరణ్, భీమన్న, పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ (ఎంఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) :** మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ 15వ జయంతి, సీపీఐ (ఎం.ఎల్) 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గుండాల మండల కార్యాలయం లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) గుండాల మండల కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాచర్ల సత్యం మాట్లాడుతూరష్యన్ బోల్సివిక్ నిర్మాతగా, అక్టోబర్ విప్లవ సారథిగా, కమ్యూనిస్టు విప్లవోద్యమానికి సైద్ధాంతిక భూమిక జోడించిన విప్లవ నేత లెనిన్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ది వీరోచిత చరిత్ర అన్నారు. ఈ చరిత్రకు వారసత్వం విప్లవోద్యమం అన్నారు. భారతదేశంలో 1925లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీల పార్లమెంటరీ అంతా పైన పాలకవర్గాలతో కలిసిన మితవాద ఆచరణ పైన తిరుగుబాటుగా విప్లవకారులు 1969 ఏప్రిల్ 22న సీపీఐ (ఎం.ఎల్) ఏర్పాటును ప్రకటించారన్నారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ విలువైన త్యాగపూరిత పోరాట వారసత్వాన్ని స్వీకరిద్దామని అన్నారు. ప్రజాపంథా లో విప్లవోద్యమ నిర్మాణం చేయడమే అమరులకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మాస్ లైన్ మండలా నాయకులు తెల్లం రాజు, సనప కుమార్, దుగ్గి రాంబాబు, ఈసం కృష్ణ, పూణే మంగయ్య, కుంజ నరేష్, సనప కిషన్ధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తు జిఓ జారీ

### ధన్యవాదాలు తెలిపిన చీకటి కార్తీక్



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ప్రభుత్వం కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకి అసెంబ్లీలో ఆమోదానికి తీర్మానం చేసిన విషయం అందరికి తెలిసిందే. కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీ, కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తు గవర్నర్ గెజిట్ జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లకు ధన్యవాదాలు తెలిపిన యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటికే అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతం కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటుగా, పాల్వంచ, సుజాతనగర్ లలో కూడా మరిన్ని పరిశ్రమలు ఏర్పడే అవకాశం ఉందన్న ఆయన కార్పొరేషన్ పరిధిలో ఉండే ప్రజలకు ఎన్నో ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, చుట్టుపక్కల ఉండే గ్రామాల వారికి కూడ కొత్తగూడెం కార్పొరేషన్ ద్వారా లబ్ది దొరుకుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన పాయం





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని లింగగూడెం గ్రామపంచాయతీ కేంద్రంలో పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చీమల గూడెం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో అధికారులతో కలిసి భోజనం చేశారు. లింగగూడెం అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సిసి రోడ్డును ప్రారంభించారు. గుండాల వయా గలబా, వెన్నెల బయలు, శెట్టిపల్లి మీదుగా ఇల్లందు వెళ్ళుటకు ఆర్టీసీ బస్సులో ట్రయల్ రన్ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీ ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏవో వెంకటరమణ, ఐసిడిఎస్ సిడిపిఓ మంగతార, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యమాచారి, పోబోయిన ముత్తయ్య, ఖదీర్, చాట్ల పద్మ, బుచ్చయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు. పాయం పర్యటన సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు

# ప్రకాశం స్టేడియం సమస్యలు పరిష్కరించండి

### స్టేడియంలో మీటింగ్లకు వ్యాపార అవసరాలకు ఇవ్వవద్దు

### తాగుబోతులకు అడ్డాగా మారకుండా చూడాలి

### క్రీడాకారుల కోసం స్టేడియంలో సౌకర్యాలు కల్పించాలి

### జలాల్ సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్



**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణంలో ఉన్న 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ప్రకాశం స్టేడియం సమస్యల లోగిళ్లలో కొట్టుమిట్టాడుతుందని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియంలో క్రీడాకారులు ఈవెంట్స్ చేసుకునేందుకు ఉదయం వాకింగ్ రన్నింగ్ చేసుకునేందుకు అనువుగా లేకుండా ఉంటుందని మందుబాబులకు అడ్డాగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం స్టేడియంను రాజకీయ సభలకు వ్యాపార సమావేశాలు కార్యక్రమాల కోసం ఇవ్వవద్దని ఆయన అన్నారు. ఉదయం పూట వాకింగ్ రన్నింగ్ కి ఇతర ప్రాక్టీసు చేసుకునేందుకు వస్తున్న క్రీడాకారులకు తీవ్ర సౌకర్యంగా ఉంటుండడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మందుబాబులు స్టేడియం ను ఉపయోగించుకోకుండా చూడాలని సింగరేణి ఈవెంట్స్ ఏ కాకుండా స్థానిక క్రీడాకారులు చేసుకునే అన్ని రకాల ఈవెంట్స్ కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా ఉపయోగించుకునేలా చూడాలని క్రీడాకారులను సింగరేణి ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. కార్మికుల శ్రమతో సింగరేణి నిలబడి ఉందని ఆ కార్మికుల పిల్లలు క్రీడాకారులుగా ఈ వందేళ్ళ స్టేడియం చరిత్రలో ఎంతోమంది ఈ ప్రాంతం నుంచి క్రీడాకారులుగా నిలదొక్కుకున్నారని అందులో సింగరేణి పాత్ర కూడా ఉందని ఆయన తెలిపారు. క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు సింగరేణి యాజమాన్యం స్టేడియంలో సౌకర్యాలు కల్పిస్తూ అన్ని విధాలుగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు

### పీవీకే 5 గని మేనేజర్ వినతి పత్రం అందజేత



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్) –** ప్రభుత్వ రంగ సంస్థఅయిన సింగరేణి అభివృద్ధితోపాటు కార్మిక వర్గానికి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని లక్ష్యంతో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గని మేనేజర్ శ్యాంసుందర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, పిలుపుమేరకు టిబిజికేఎస్ దశల వారి పోరాటా లు నిర్వహిస్తున్నమన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి, రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ,టిబిజికేఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, పిట్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రాజ్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీలు ఈశ్వర్, అశోక్, వెంకట్రావు, రాజేష్, సాగర్, రమేష్, రాజేందర్, రాజేశ్వరరావు, మల్లేష్, నాగేశ్వరరావు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన దమ్మపేట న్యాయవాదులు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** స్థానిక నూతన బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా జడ్జి వసంత్ వి పటేల్ ను మంగళవారం జిల్లా కేంద్రంలోని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా కోర్టులో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కోర్టుకు పలు కేసులు పై వచ్చే కక్ష దారులకు మరుగుదొడ్ల సమస్యలు ఉన్నాయని ఈ క్రమంలోనే కక్ష దారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని న్యాయవాదులు తెలిపారు స్పందించిన జిల్లా జడ్జి వసంత్ వి పటేల్ త్వరలోనే సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. జిల్లా జడ్జిని కలిసిన వారిలో దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు గొంది మురళీమోహన్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, లక్కినేని సురేంద్రబాబు, నల్లపు ఉదయ్ కుమార్, తిరునాటి సంజయ్ కుమార్,లు ఉన్నారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై ముస్లింలు చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాలవంచా,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపడుతున్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమాజ హక్కులను హరించే విధంగా ఉన్నదన్నారు. ఈ బిల్లు ఆస్తుల పరిరక్షణను నిర్వాహనను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది అన్నారు. సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని దానికై ముస్లింలు చేపట్టే ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కమిటీ పాల్వంచ కమిటీ నాయకులు ఎస్ ఏ రహ్మాన్,ఎస్ కే కాజామీయా, సయ్యద్ రషీద్, ఎండి ముర్తాజా, ఎండి మన్సూర్ అలీ, ఎస్కే గౌస్ పాషా, ఎండి గౌసుద్దీన్, మాజీ జెడ్పిటిసి బరపటి వాసుదేవరావు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా నాయకులు ఉమర్




చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. 1969 ఏప్రిల్ 22వ తేదీన ఎంఎల్ రివిజనిస్ట్ పార్టీల నుండి విడిపోయి విప్లవకారులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని ఆవిర్భవించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ప్రజల పక్షాన ఉంటూ భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం, ఎందరో విప్లవకారులు వారి నిండు ప్రాణాలను బలిదానాలు చేశారని గుర్తు చేశారు. అలా విప్లవాలు చేయడం ద్వారానే వేలాది ఎకరాల భూములు పేదవారికి దక్కాయి అన్నారు. అదే స్ఫూర్తితో నేటి యువత కూడా పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కే సత్యనారాయణ, మారుతి రాఘవులు, మండల నాయకులు కారం వెంకటేశ్వర్లు, కే రాంబాబు, వెంకప్ప, వరికూటి కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ ) – పాల్వంచ పట్టణ పరిధిలోని షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమాజ హక్కులను హరించే విధంగా ఉన్నదన్నారు. ఈ బిల్లు ఆస్తుల పరిరక్షణను నిర్వాహనను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది అన్నారు. సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని దానికై ముస్లింలు చేపట్టే ఆందోళనకు మద్దతు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కాల్వ ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఎస్ఏ .జాలిలు, సిపిఎం, సిపిఐ, సిపిఎంల్ ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కమిటీ పాల్వంచ కమిటీ నాయకులు ఎస్ఏ రహ్మాన్,ఎస్ కే కాజామీయా, సయ్యద్ రషీద్, ఎండి ముర్తాజా, ఎండి మన్సూర్ అలీ, ఎస్కే గౌస్ పాషా, ఎండి గౌసుద్దీన్,

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాజకీయ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం

### ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు



పాలవంచా,సూర్య (మేజర్ న్యూస్) - పాల్వంచ పట్టణంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న ప్రభుత్వ హస్తక్షేపాన్ని నిరసిస్తూ ప్రతిపాదిత సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సామూహికంగా పోరాడేందుకు రాజకీయ మద్దతును కూడగట్టడం.సమావేశంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు, ముస్లిం మతపరమైన సంస్థల ప్రతినిధులు, న్యాయ నిపుణులు పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజ హక్కులను కాలరాయడమే కాకుండా, వక్ఫ్ ఆస్తుల స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధులు మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి ఆస్తిగా మాత్రమే కాకుండా ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా కూడా విలువైనవని, వాటి పరిరక్షణకు సమాజమంతా కలిసిరావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ నాయకులు కూడా ఈ బిల్లుపై తమ పార్టీల స్థాయిలో చర్చించి వ్యతిరేకత ప్రకటించేందుకు అంగీకారం తెలిపారు. సమావేశం ముగింపులో, ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నది. ఇందులో భాగంగా పాల్వంచ లో వివిధ నిరసన కార్యక్రమాలు చేపడతామని తీర్మానించబడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు పాల్వంచ కన్వీనర్ ముర్తుజ అలీ ఖాన్, కో కన్వీనర్ మంజూర్ ఖాన్ ముస్లిం ఐక్య వేదిక అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, కార్యదర్శి ఖాజా మీయా, కోశాధికారి గౌసుద్దీన్, సలహాదారు అబ్దుల్ రషీద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ నాయకులు రాంబాబు, బండి నాగేశ్వరరావు,సిపిఎం నాయకురాలు సత్య, నిరంజన్, బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు, కిలారు నాగేశ్వరరావు, టిజేఎస్ నాయకులు దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి

### భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

### ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం రూ 5 లక్షలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి రూ 5లక్షలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద రూ 1లక్షను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పి డి హౌసింగ్ శంకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ (ఎం–ఎల్) ఆవిర్భావ దినోత్సవం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడు రష్యా విప్లవోద్యమ నేత లెనిన్ జయంతిని, సిపిఐ (ఎం–ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండాల మండలంలోగుండాల, కాచనపల్లి, చెట్టుపల్లి, కొడవటించ,చీమల గూడెం, నర్సాపురం తండ, కన్నాయిగూడెం, లక్ష్మీపురం,రోళ్లగడ్డ, ముత్తాపురం, గలభ, తూరుబాక, తూరుబాక ఎస్సీ కాలనీ లో ఘనంగా లెనిన్ జయంతి, సిపిఐ (ఎంఎల్ )ఆవిర్భావ దినోత్సవం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం–ఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు కొమరం సీతారాములు, మండల కార్యదర్శి అరెం నరేష్ మాట్లాడుతూ 1968 లో సిపిఎం రీజనిస్ట్ రాజకీయాలను వ్యతిరేకిస్తూ 1969 ఏప్రిల్ 22న పీడిత ప్రజల ఆశాజ్యోతి సిపిఐ (ఎం–ఎల్) ఆవిర్భవించి దున్నేవానికే భూమి కావాలని నినాదంతో గోదావరి లోయ పరివాహక ప్రాంతాలలో గిరిజనులను, గిరిజనేతర పేద ప్రజలను సమీకరించి లక్షలాది ఎకరాల పోడు భూములను కొట్టించి వాటి పట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి పట్టాలు సాధించిందన్నారు. ఈ క్రమంలో అతివాద ,మితవాద ధోరణులకు గురై అనేక చీలికలకు గురైనప్పటికీ ఇప్పటికీ సిపిఐ (ఎం–ఎల్ )న్యూ డెమోక్రసీ పేద



ప్రజల తలలో నాలుకల పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పరిశిక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, పూణెం నరసన్న, మోకాళ్ళ సూర్యనారాయణ, భానుతు లాలు, మా నాల ఉపేందర్, వాగబోయిన సుందర్రావు, పూణేం పొట్టయ్య, తాటి రమేష్, మోకాళ్ళ పోతయ్య, కల్తీ ప్రభాకర్, గడ్డం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ ఆశయాల బాటలో ముందుకు సాగాలి

### ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పిలుపు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మార్క్ లిస్ట్ మహోపాధ్యాయులు రష్యా విప్లవ సాధకుడు కామ్రేడ్ లెనిన్ ఆశయాల బాటలో కార్మిక వర్గం ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. లెనిన్ 155 వ జయంతి కార్యక్రమాన్ని మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ అధ్యక్షతన మంగళవారం రైటర్ బస్తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యా దేశంలో జార్ ప్రభుత్వాన్ని కూల్చి, కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. లెనిన్ తన జీవితకాలంలో 10 సంవత్సరాలపాటు ప్రవాసంలో ఉండి విప్లవం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన నిరంతరం రష్యాలో విప్లవ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించాడని, లెనిన్ ఎన్నో గొప్ప రచనలను చేశాడని, లెనిన్ 1916 లో రచించిన సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ పుస్తకం ఎంతో విలువైనదని, నేటి కాలంలో లెనిన్ రచించిన రచనలు ఆయన అనుసరించిన మార్గము భారత దేశంలో కార్మిక వర్గం తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రష్యా లో విప్లవం విజయవంతం తో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో వెనుకబడిన దేశాలు విప్లవం విజయవంతం కోసం కృషి చేశాయని అన్నారు. భారతదేశంలో విప్లవ విజయవంతం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ లెనిన్ బాటలో ముందుకు సాగుతుందని తెలిపారు. 1969లో లెనిన్ జయంతి రోజునే భారత దేశంలో రివజినిజం నయా రివజినిస్టు పార్టీలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవర్భించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు, టీ యు సి ఐ. జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో. పోశం. జోహార్ లాల్. రాజేశ్వరి. సునీత. నరసింహ. గంగా. కవిత. భగవాన్. చంద్రకళ. లక్ష్మి. విజయ్. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# మంచి మానవతా విలువలు కలిగి జీవించడమే నిజమైన దైవ భక్తి





### పివికే పై ఇంక్లైన్ గని మేనేజర్ శ్యాం ప్రసాద్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- పండుగలు మనిషిని మనిషిగా మానవతా విలువలు కలిగిన మంచి వాడిగా ఉండేందుకే శిక్షణ ఇస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ పివికే పై ఇంక్లైన్ గాని మేనేజర్ శ్యాం ప్రసాద్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈ రోజు గనిలో జరిగిన “ఈద్ మిలాఫ్ “ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు. షేక్ అబ్దుల్ బాసిత్ ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ రంజాన్ ఉపవాసాలు ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని ఆకలితో అల్లాడే పేదవారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకునేలా చేస్తాయని అన్నారు. తల్లిదండ్రుల పట్ల మంచితనం తో వ్యవహరించాలి అని, బంధువులతో ఇరుగు పొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండటమే నిజమైన ఆరాధన అని అన్నారు. కార్మిక సంఘాల నాయకులు మల్లికార్జున్, రజాక్ మాట్లాడుతూ, కులమత భేదం భావం లేకుండా అందరూ కలిసి అన్ని పండుగలను జరుపుకునే సంప్రదాయం కేవలం కొత్తగూడెం ఏరియా లోనే ఉండటం గర్వకారణం అని అన్నారు సినీయర్ ఇంజినీర్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కీషోర్ వెల్ఫర్ఆ ఫీసర్ హరీష్, షకీల్, ఇంజనీర్లు శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు గట్టయ్య, రాజయ్య, వీరాస్వామి, హుమాయున్, అంజనేయులు, వీరభద్రం, ఆసీఫ్, ఈద్ మిలాఫ్ కమిటీ సభ్యులు రఫీ, జానీ, ఖాజా పాషా, రబ్బానీ, అతర్ అలి, అక్బర్, సమీర్, మనోహర్, సలీం ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మాజీ ఉద్యోగుల అరిగోస!!

### పదవి విరమణ చేసినకార్మికుల బతుకుల్లో వెలుగులు నిండేనా!!!

### యాజమాన్యం విధానాల్లో మార్పు వచ్చేనా!.

### వేజ్ బోర్డు నిర్ణయాలు అమలులో జాప్యం కారణంగానే.!

### ప్రతి మాజీ ఉద్యోగి జీవితం అస్తవ్యస్తం.

కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్) : సింగరేణి లొ పనిచేసి రిటైర్ అయిన ఏ కార్మికుడి బతుకు చూసినా ఏమున్నది గర్వ కారణం.. ప్రతీ మాజీ ఉద్యోగి జీవితం అస్తవ్యస్తం..అగమ్య గోచరం”సింగరేణి మాజీ కార్మికుల అరి గోస.” తల్లి కడుపులోనుండి బైటికోచ్చే బిడ్డ రక్తం పూసుకొని నెత్తురు గుడ్డులా వస్తే..బొగ్గుబాయి నుండి బైటికొచ్చే సింగరేణి కార్మికుడు మసి పూసుకొని బొగ్గు గడ్డలా వస్తాడు” ఒకరిది జీవించాలన్న ఆరాటం.. మరొకరిది జీవన్మరణ పోరాటం. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో పనిచేస్తూ ఎన్నో ఆటు పోట్లని,అవరోధాలని.. మరెన్నో ప్రాణాంతక ప్రమాదాలని అధిగమిస్తూ.. నిత్యం చస్తూ.. బతుకుతూ, మరణంతో దోస్తీచేస్తూ వచ్చిన వాళ్ళే వీళ్ళు. వందేళ్లకు పైబడ్డ ‘సింగరేణి కాలరీస్ కంపెనీ’ కూలోడు గా పనిచేసి తమ శ్రమనూ, శక్తినీ ధారబోసిన వేలాది కార్మికులే నేడు “మాజీ” లుగా,” విశ్రాంత ఉద్యోగులుగా “భారంగా.. దీనంగా బతుకుతున్న వాళ్ళు. అసలు వీళ్ళే ఘనమైన సింగరేణి మహా సౌదానికి మూల స్తంభాలు.. మూల వాసులు. వీళ్ళే చీకటి బొయ్యారాల్లాంటి రాకాసి బొగ్గు బాయిల్లో.. కిరోసిన్(చిరాకు) గుడ్డిదీపాల వెలుగుల్లో మృత్యువుతో పోరాడి గెలిచిన వాళ్ళు. కొందరు నాయకులు” సింగరేణి కార్మికులు ‘ బోర్డర్లో సైనికుల్లాంటి వారని ‘ పోగిడితే పొంగి పోయిన వాళ్ళు వీళ్ళే.”భయంకర బాయి ప్రమాదాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు కాళ్లు, చేతులు, కళ్ళు పోగొట్టుకున్నా. “ నేను సింగరేణి కార్మికుడ్ని” అని గర్వాంగా చెప్పుకుంటూ బతికినోల్లు. నిఖార్సైన త్యాగాలకు ఆనవాళ్లు. కళ్ళముందు ఎన్నో మారి పోతున్నాయి. సౌకర్యాలు, సాంకేతికతలు, ప్రభుత్వాలు, అనునిత్యం అపరిమితంగా ధరలు మారుతున్నాయ్. కానీ.. సింగరేణి మాజీ ఉద్యోగుల బతుకులు మాత్రం మారక “ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే “ అన్న చందంగా అర కొర పింఛన్లతో అలాగే ఉన్నాయ్. ఇంకా మూడొందలు, ఐదొందలు,వెయ్యి పెన్షన్లు పొందుతున్న వాళ్ళున్నారు. మారుతున్న జీవన ప్రమాణాలకు.. పెరుగుతున్న నిత్యావసర ధరల సూచీ కనుగుణంగా

### ఈ పెన్షన్లలో మార్పులుండవా..!?



ఒకనాడు”కంపెనీ కార్మికుడ్ని” అని మీసం మెలేసిన వాడు నేడు ప్రభుత్వంద్వారా రెండు, మూడు వేల పింఛన్ పొందుతున్న సగటు “ సీనియర్ సిటిజన్ “ను చూసి తలదించుకు పోతున్నాడు. కనుక ప్రస్తుత మాజీ కార్మికుల పెన్షన్ విధానాన్ని మార్చవల్సిన అవసరం ఎంతైనా ఉంది. 75 ఏళ్ల నాడు లిఖించబడిన మన రాజ్యాంగమే వందకు పైగా మార్పు చేర్పులకు లోనైంది. తల్చుకుంటే ఇదెంత పనీ. ఏనాడో 1998 సం లో పెన్షన్ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేసినప్పుడు ప్రతీ మూడేళ్లకు ఓసారి పెన్షన్ ను సవరించాలని అగ్రిమెంట్ జరిగింది. కానీ ఇప్పటివరకు సవరించిన పాపానపోలేదు. దాని గురించి మాట్లాడిన యూనియన్ నాయకుడూ లేడు. వేలకోట్ల లాభాల బాటలో నడుస్తున్న కంపెనీ

### తల్చుకుంటే ఇదోపెద్ద లెక్క కాదు.

పనిచేస్తున్న కార్మికులకు అన్ని రకాల విద్యా వైద్య సౌకర్యాలు కల్పించండి. ఎవర్కీ అభ్యంతరం లేడు.సంస్థ మాజీ కార్మికులు.. బోనస్ లు, లాభాల్లో వాటాలడగడం లేదు. వాళ్ళు కేవలం నేటి ధరలకను గుణంగా పెన్షన్ను పెంచాలని ఆవేదనతో అడుగుతున్నారు. అంతేగాక సి పి ఆర్ ఎం ఎస్ ద్వారా వైద్యసౌకర్యాల కోసం ఇచ్చే సొమ్మును 20 లక్షలకు పెంచాలని కోరుకుంటున్నారు. ఐతే..త్వరలో యాజమాన్యం 15 లక్షలకు పెంచడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్టు తాజా వార్తలు వస్తున్నాయి.

ఇది –ఒక శుభపరిణామమే.

### ఇగనన్నా రిటైరైన కార్మికులకున్యాయం జరుగుతుందా!

చాన్నాళ్లకు.. సుమారు పదేళ్ల తర్వాత సింగరేణి స్థాయి “ స్ట్రక్చరల్ మీటింగ్ “ జరగ బోతుంది. కార్మికుల కష్టాలు తెల్సిన నేటి సంస్థ సీ. అండ్ ఎం.డీ ఆధ్వర్యంలో ఈ ముఖ్య సమావేశం జరగడం ఎంతో ఆనందించదగ్గ విషయం. ఈ సమావేశంలో నైనా మాజీకార్మికుల పెన్షన్ మరియు సిపిర్మ్స(న్ ఇ) ద్వారా ఇచ్చే సొమ్మును తగువిధంగా పెంచే విషయంలో ఆమోదయోగ్యమైన నిర్ణయాలు జర్గుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇందులో పాల్గొనే అధికార, ప్రాంతీయ స్థాయి యూనియన్ల నాయకులు కార్మికుల సమస్యల పట్ల మానవతా దృష్టితో ఆలోచించి పై సమస్యల పరిష్కారానికి ఫల వంతమైన చర్చలు జరుపుతారని కోరుకుంటున్నారు. మాజీ కార్మికులకు సింగరేణిలో ఓటు హక్కు లేకపోవచ్చు గానీ..దేశ పౌరులుగా వార్కి అన్నిరకాల ఓటు హక్కులు ఉంటాయి. కాబట్టి ఆయా పార్టీలకు చెందిన యూనియన్ ఈ సమావేశంలో అందరికీ ఉపాయుక్తమైన నిర్ణయాలు తీస్కుని.. సింగరేణి మూలవాసులకు కొంతైనా సాంత్వన కల్గిస్తారని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.